R. No 1158

Local Records

894 grs

Restored in 1944-45 from a Mackenzie MS
No 15. 3. 33 by Sri M. V. Raghavachari

[illegible]
26. 4. 45

No 22

Contents

కడప యిలాకా దువ్వూరి పరగణా కైఫియ్యతు.

—— ○ —— ○ ——

మేరోర్దక్షిణదిగ్భాగే ఉభనవ జంబూద్వీపమున దక్షిణభారతగాసి సామీప్యమున కర్ణాటక దేశమున విఖ్యాతమై వుండేటి మధ్యరాష్ట్రమందలి శేషాచల పర్వత సన్నికర్ష స్థలములై వర్తమానము యొక్కయి రుష్టియైన యిదా మహాయుగమందు కృతయుగాది పర్యంతము జనపదము గాక మహారణ్యమైనందున, కశ్యప అత్రి భరద్వాజ విశ్వామిత్ర గౌతమ జమదగ్ని వశిష్ఠ ప్రముఖులైన మహాఋషులు ఆశ్రమములు చేసుకొని తపోధనులై వుండిరి.

ఆ మహాఋషులు దారాపుత్రాదులతో కూడుకొని పర్ణపలాశనులై వుండేవారుగనుక వారు తమ సంరక్షణార్థమై పర్ణశాలలు నిర్మించుకొని అందు నివాసము చేసుక వుండి తపో హోమ చేత మహాత్రభావులై వుండిరి. అది కారణము వల్లను అరణ్య ప్రవేశమునందు కొందరు రాక్షసులు బలవంతులై హోమకృత్య స్థలములతోను ఆక్రమించి పల్లెములు నిర్మాణము చేసుకొని ఆ పల్లెములయందు తాము నివాసులై యితర స్థలాలయందలి మహాఋషిసముదాయములను వారల సంతప్పించి భగవతార్పితములుగా చేసేటి క్రతువులు మొదలయిన ఋషికృత్యములను విఘ్న

ములు చేస్తూ మిక్కిలి వుపద్రవములు వారికి సమకూరుస్తూ వచ్చినం
దున ఆలాగంటి క్రూరులు ఖరదూషణాది మహారాక్షస వీరులును సం
హారించి యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణా
సమాధ్యష్టాంగ యోగనిరతులు అయిన మహాఋషులకు నిరుపద్రవం
చేసి వారి కృత్యములు యీడేర్పగలందులకై శ్రీ మహావిష్ణు సూర్యవంశ
పురాణు అయిన దశరథ మహారాజు గర్భవాసమున ఆయన భార్యలై
న కౌసల్య సుమిత్ర కైకేయి యీముల గరియందు భగవంతుడు నాల్గు
అంశలు అయి ఆవిర్భవించినటువంటి శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల
లో పితృవాక్య పరిపాలన దురంధరుడైన శ్రీరాములు నిఖిలాభిధాని
అయిన అయోధ్యాపట్నము మహా భరతునియందు రాజ్యభారముయొప్పి
సీతాసమేతుడై లక్ష్మణ యుక్తముగా వారణావతముకు వచ్చి అక్కడి
నుంచి పశ్చిమాభిముఖుడై అరణ్యము జొచ్చి అక్కడక్కడ ఋషి ఆశ్ర
మములయందు ఋషి సందర్శనములు చేసుకొని వారివలన ఆశీర్వ
చనములు పొంది అందు మహా భద్రంకల్పిన వాడవృకుంటు మొల్ల అనేక
మంది రాక్షసులను వధ చేసి ఋషులకు నిరుపద్రవం చేసెను.

తదారభ్యము మహా ఋషులు తమ ఆశ్రమములయందు
వతే వుపద్రవము కొదివేకుండగా యథావిధి తపస్సు చేసుకుంటూ వుం
డిరి. యీ ప్రకారము వుండే మునిపల్లెల వద్ద మహా ఋషులు తమ
తమ ఆశ్రమముల వద్ద యీశ్వర లింగములు కొన్ని శ్రీ విష్ణు విగ్రహా
ములు కొన్ని యీ ప్రకారము అయిన ప్రతిములు మహా యంత్రోద్ధా

నరకము చేసే ప్రతిష్ఠించి దేవపూజలు చేస్తూవుండిరి.

యీ పద్ధతిన ద్వాపరయుగమందు కొంతకాలము జరిగిన
3 పిమ్మట చంద్రవంశపు రాజు అయిన ధర్మరాజు రాజ్యపరిపాలన చేసే
టప్పుడు మహాఋషులు మునిపల్లెలలో తమ తమ ఆశ్రమములు
విడువకుండా భద్రముకలిగి తపస్సులు చేసుకుంటూ వుండిరి.

అంతట కలిప్రవేశము యినందున ధర్మరాజాదులు ద్రౌప
దియుక్తముగా వుత్తరాభిముఖులై జనిన పిమ్మట అరణ్యప్రదేశముల
యందలి మహాఋషులయిన వారికి నిజాశ్రమములయందు మృగరా
క్షస పన్నగబాధలు మొదలయిన అనేక క్షుద్రోపద్రవముల వల్ల విధ్యు
క్తప్రకారముగా నిత్యకృత్యములు సక్రమముగా జరుగక పోవడమున్నూ, సా
మాన్యజనపదములయందు ప్రజలకు అనేకవిధములయిన వ్యాధి
పీడలు కనుపించడమున్నూ, కాలము తప్పి వర్షములు కురువక పోవ
డమున్నూ భూమియందు సస్యాదులు సక్రమముగా పండకపోవడమున్నూ
మొదవులు పాలు పితకక పోవడమున్నూ, జనులకు అన్యోన్య కలహా
ములు కలిగి వుండడమున్నూ, గురుశిష్యన్యాయము, భార్యాభర్తన్యా
యములు పితాపుత్రన్యాయమున్నూ, రాజభృత్యన్యాయమును, యిలా
గంటి న్యాయములు తప్పి ధర్మవిరుద్ధముగా నడుస్తూ రావడమున్నూ ప్ర
జలకు అంతఃకరణశుద్ధులు వ్యత్యస్తమై కుమత ప్రాబల్యం అవుతూ వున్న
దందున తద్వారా ఆత్మసౌఖ్యములు తప్పి వుండడమున్నూ, యిలా
గంటివి మొదలయి అనేక దుర్నిమిత్తములు కలికాల లక్షణములు[illegible]

పడుతూ వచ్చినందున మహాదరణ్యప్రదేశములయందలి ఋష్యా
4 శ్రమములైన మునిపల్లెలు పర్యాయంతోత కేవలసామాన్యజనపద
ములు కొంతలంతావని తెలిసిన పారవృతంబు పూర్వ మహాఋషుల
నిజాశ్రమములు విడిచి ఉత్తరకురుభూములయిన శాశ్వతస్థల
ములకు గురించివెళ్ళిపోయిరి.

తరువాత పరీక్షిన్మహారాజు హస్తినాపురరాజధాని కేంద్రసింహాసనాధీశ్వరుడై రాజ్యము యేలునప్పుడు యీప్రదేశములు అరణ్యములై వుండెను. తదనంతరము పరీక్షిన్మహారాజుకుమారుడైన జనమేజయ మహారాజు పిత్రార్జితమయిన రాజ్యమున వుండి సింహాసనస్థుడై రాజ్యపరిపాలన చేస్తూ వుండి జనకుడైన పరీక్షిన్మహారాజుకు అపకృతిచేసిన తక్షకునియందు వుదయించిన ద్వేషము వల్ల సర్పయాగము చేయించగా అందువలన పొందిన దోషపరిహారార్థమై వారణావతమునకు పోయి కృతస్నానుండై షోడశమహాదానములు చేసి మగుడి నిజరాజధానికి గమనోన్ముఖుడై కదలి పోవ్వేలప్పుడు మార్గమధ్యమందు శ్రీవిష్ణు విగ్రహములు చేయిస్తూ వచ్చి అక్కడక్కడ మార్గశ్రమ విముక్తికొరకు నిలిచిన స్థలాలయందు ఆశిలా విగ్రహములు ప్రతిష్ఠచేయిస్తూ వచ్చెను.

తదుపరి యీ యుధిష్ఠిరశకము జరుగుతూవుండగా యీప్రదేశములు అరణ్యములుగానే వుండెను. యీప్రకారము కొన్నిదినములు జరిగిన తదనంతరమందు కేళికాళబాళ మహారాజు రాజ్యపరిపాలన

చేసేటప్పుడు యీ అరణ్యప్రదేశమందలి మునిపల్లెలయిన స్థలములయందు కిరాతకులు అనే సామాన్యజనులు కొందరు పశుపక్షి మృగాదులు ఆహారముతో [illegible] ఆసమయమందు శేషాచల పర్వతముయందలి శ్రీఅహో[illegible] నారసింహుని మహాక్షేత్రమునకు దక్షిణభాగమందు యోజన పరిమితస్థలమున పినాకినీనదికి వుత్తరభాగమందు నాల్గు పరువుల దూరమున శేషాచల పర్వతమునకు పశ్చిమభాగమయిన నల్లమల సానువుపృష్ఠమందు పూర్వమున దూర్వాస మహాముని ఆశ్రమము అయిన స్థలముయందు వక దివ్యదేవయూంతము కలదు.

ఆ దేవయూంతము నుండి సర్వదా [illegible] నిర్మలమున్ను అతి మధురమున్ను అయిన వుదకము వెలుపలికి భూమియందు వర్షాకాలమునందు నాలుగు కపిలెల నీరున్ను, శీతకాలమునందు రెండు కపిలెల నీరున్ను వేసవి దినములయందు కపిలెనీరున్ను ప్రవహిస్తూ వుండును. యిదిగాక ఆసానువు పృష్ఠమయిన స్థలమందు మరిన్ని రెండు బుగ్గలు కలవు. అందు స్వల్పముగా నీరు ప్రవహిస్తూ వుండును అలాగంటి మహాస్థలమందు కొందరు కిరాతకులు అనే సామాన్యజనులు చేరి కొంత అరణ్యము ఛేదించి స్వల్ప కుటీరములు కట్టుకొని అక్కడ దారాపుత్రాదులతో కూడా నివాసం చేసుకుని వుండి సామాన్యవృత్తి చేత బ్రతుకుతూ వుండిరి.

అందువల్ల అది ఒక కొండపల్లె అయి కొన్ని దినములు వుండెను. ఆలాగుననే ఆ సానువు పృష్ఠమయిన అరణ్యమందు కిరాతకుల వల్లనే గడింపబడిన కొం[illegible]

తరువాత మన కృష్ణకన్నడ దేవమహారాజు అనే రాజు పశ్చిమ రాజ్యము నుండి వచ్చి మలికినాటి దేశము ఆక్రమించి దుర్వాస మహాముని ఆశ్రమం చూడవలెనని వచ్చి ఆ స్థలమందు తృణకాష్ఠ జలసమృద్ధి అయినది చూచి ఆసామిపృథ్వమందలి కొండపల్లెను చూచి మీ స్థలము నివాసయోగ్యమయినదని తెలిసి కొండపల్లె సామిపృథ్వమందలి అరణ్యము శోధించి గ్రామనిర్మాణము చేయించి ఆ గ్రామానికి దువ్వూరు అని అభిధానం.

ఆసామిపృథ్వమందలి దేవయాతము వద్ద పూర్వ ఋషిప్రతిష్ఠ అయిన యీశ్వర లింగము వుండగా దానికి స్వల్ప మండపము యేర్పాటు చేసినారు. యితర స్థలాలనుంచి ప్రజలను రప్పించి గ్రామము కోటు దిబ్బ అరణ్యములు నరికి బ్రాహ్మణ మిత్రులకు చేసేలాగున ధర్మకొలు యిచ్చి గ్రామము బస్తీ చేసిరి. ఆ ప్రజలు కొన్ని దినములు వున్న తరువాత ఆ స్థలము అతి శీతల భూమి అయినందున ప్రజలు వ్యాధి పీడల చేత నిభావు చేయు లేక గ్రామము పాడుచేసి వెళ్ళిపోయిరి.

యీ ప్రకారము కొన్నినాళ్లు గ్రామము పాడు అయి వున్న తరువాత మన త్రిభువన చక్రవర్తి రాజ్య పరిపాలన చేసేటప్పుడు దూర్వాస మహాముని యొక్క ఆశ్రమము అయిన దువ్వూరు స్థలము చూడవలెనని వచ్చి గ్రామనత్తము చూచి తిరుగ ఆ స్థలమందు గ్రామము నిర్మాణము చేయించవలెనని యితర స్థలాలయందు నుంచి ప్రజలను రప్పించి
7 మనుపటి గ్రామనత్తము యందే గ్రామము నిర్మాణము చేయించి కొన్నినాళ్లు యేలినారు.

వారు ఏలిన తరువాతను యీయన తమ్ముడు త్రైలోక్యమల్లరాయ
లు యీయన శివ ప్రభుత్వము చేసినారు. అప్పుడు త్రైలోక్యమల్లరాయులవారి
దగ్గిర నున్న ప్రధాని సంగరసు అనే ఆయన కార్యదక్షుడై వుండెను. ఆ సంధివి
గ్రహ సంగరుసు గారు దువ్వూరికి దక్షిణభాగమందు యీ జనప
రిమిత స్థలమందునను వున్న ఖరువతూరు అనే గ్రామానికి పూర్వ
భాగమందు చెరువు కట్టించినారు. ఇందుకు తరుజువ్వ హావేళవుజు
తూరు పైకైము వృత్తే ఖరువతూరు గ్రామానికి పూర్వభాగమందున చె
రువు కట్ట క్రింద పొలము హాసు శిలాశాసనము వున్నది.

శక వరుషములు 7(పరిధావి సంవత్సరం కార్తీక బహుళ బుధ
వారము అని వ్రాసివున్నది. తరువాతను భూలోకమల్లరాయుల వా
రు కొన్ని నాళ్లు యేలుతున్నారు. అటుపిమ్మట మరికొన్ని దినములకు
దువ్వూరు గ్రామము అతిశీతస్థలము కొండసామీప్యము అయినందు
న ప్రజలు యిరుగ గ్రామము విడిచి యితర స్థలాలకు వెళ్లిపోయిరి
గనుక గ్రామము పాడు అయినది.

తరువాత పూర్వ విష్ణుర దేవరు అనే రాజు రాజ్యము యే
లుతూవుండెను. ఆయన వద్దను శ్రీమన్మహామండలేశ్వర బుజబల
వీరసింహరాయగా ఆహావమల్లదేవ అనే ఆయన ప్రధాని అయి కార్య
8 కర్తృత్వము వహించివుండెను. అప్పుడు దువ్వూరి స్థలమందు అడవి
పెరిగి వుండగా అక్కడ బోయవాండ్లు అనే కిరాతకులు అరణ్యమధ్య
మందు దువ్వూరి స్థలాల కొల్లగొట్టాలు

నప్రాచీన స్థలాలు అయిన గ్రామములలోనేమి ఆగ్రామములు సామీప్య స్థలాలయందేమి ప్రజలకు నానాబాధ చేస్తూ ప్రజలసొమ్ములు అపహరించుకొని జీవనము చేస్తూవుండెరి. యీ ప్రకారము జరుగుతూ వుండగా శాలివాహనశకము 1000 అగునేటి కాళయుక్తిసంవత్సరముదు పూర్వవిర్తల దేవర అని వున్నట్లు శాసనమువల్ల తెలుపబడ్డది.

ఆ రాజు రాజ్యము చేయుచుండగా వారి పాదపద్మోపజీవి భుజబలవీర నారాయణ ఆహవమల్లదేవ అనే ఆయన యువరాజత్వము చేస్తూవుండి వకనాడు చతురంగబలసమేతుడై వెంటస్వారీకి వచ్చి నల్లమల సామీప్యమున అరణ్యమధ్యమందు బహు క్రూరమృగాలను సంహరించుచు తృషాపరవశుడై బాటులతో వుదకం నిమిత్తమై వెతికించగా బాటులు వుదకము కొరకే నల్లమల సామీప్యముయిన అరణ్యము అంతయూ వెతికి అంతకంతకు దండకారణ్యము జొచ్చి దూర్వాసమహాముని ఆశ్రమంయందు వున్న బోయెలపల్లెకు వుత్తరభాగమందు సామీప్యముగానే వున్న దేవయాంతము వద్దకు వచ్చి అక్కడ దివ్యమైన వుదకము దేవయాంతమందు చూచి బాటులు దాహము తీర్చుకుంటూవుండగా దానికి దక్షిణభాగమందు వున్న బోయలపల్లెనుంచి బోయలు అనేకరాతశస్త్రాలు పక్షులున్నూ నీచమృగాలను పక్వము చేసుకొని భక్షణము చేయుటలందులకు కట్టెలు సంగ్రహించుకొనేవచ్చి దేవయాంతమందుల వుదకము పానము చేస్తూవున్న బాటులను చూచి ఆమనుష్యులకు యిద్దరికి తామికేన బడకుండానే

తెల్ల బాలు వేసుకుని పల్లెకు తోరవచ్చి మొగవాండ్లతో చెప్పితే వాం
డ్లు వచ్చి యిద్దరిని వధ చేసి యీం సొమ్ములు అపహరించుకొని వచ్చిరట్టి
యున బాలాంతిన వులు జోవించవచ్చును. వ్రాంతికే మార్గాలయందు
బ్రాహ్మలు మొదలయిన పేద వాండ్లను యెందరిని కొల్లగొట్టినా గాని జోవనా
9 పాయుంవేదని యెంచన చేసుకుని యీం బారుల యిద్దరికిన్ని ఆభర
ణాలు మురుగులు మురిడీలు సరిపెణి గొలుసులు చంద్రహారాలు పలకస
రులు చవ చెల్ల పోగులు మేలైన బట్టలతో వున్నారుగనుక వాండ్లను యీబన
బోయులు అనేటి తిరాతకస్త్రీలు పల్లెకుపోయి పురుషులతో చెప్పగా
వాండ్లు ఆయుధహస్తులై వచ్చి వీండ్లు యిద్దరు బారులున్నంవాము తోర్చినా
నియీసస్థలమందున దివ్వెదకాలు వున్నవని తము ఖామందుకు యెరు
కపాయునై పోతూవుండగాను బోయులు అడ్డగించుకొని అవతలసావు
వ్యమందు సమస్త సైన్యములతో నున్నము వారాజు వచ్చి వున్నాడని
తెలియునందున బారులకు యిద్దరికిన్ని గాయాలు చేసి యీవత్తు సొమ
ను బట్టలతో సహా దోచుకొని వాండ్లను విడిచి పెట్టితే పోయి తము
వర్తమానము అన్యులకు యెరుక చేయుగలరని పతకార్ని - శిరచ్ఛే
దము చేసినంతలు రెండోవాడు పరిఖపరుగెత్తి రాజు సైన్యము
వున్న సావుపున్యముకుపోయి మొరపెట్టుకోగా వారు విని పది
యిరువై మంది కూండి బారులను పురియిమీ అడ్డగించిన ది
కాబోలును మొరబెట్టుతూవున్నారని ఆయుధములు వేలు
ముక్కలు కూడా తోసుత వచ్చినంతలు గాయాలతో కు...

మనిషి ముందర రానున్నా వెనుక బోయవాండ్లు ఇద్దరు వాస్తుడయ్య
న్నియూం ప్రకారము వృభయము ఉన్నా పరుగెత్తి వస్తూవుండగా చూచి
ఆ బోయవాండ్లని కొట్టివేసిరి.

అందుకు ఆ పల్లెవున్న బోయలు అంతా తిరుగబడి ఆ
యుద్ధమందు వైష్ణవ భుజబల వీరనారాయణ ఆహవమల్లదేవుని
వారి తాలూకు పదియిరువైమందిని కొట్టివేసిరి. అంతలు భుజబ
10ల వీరనారాయణ ఆహవమల్లదేవులు వారికి యీవర్తమానము
యెరుక అయినందున వారు తమతోకూడా వున్న సిన్యము యావత్తు
వెంబడి తీసుకొని వచ్చి పల్లెబోయీలను అందరిని అడ్డగించుకొనిన
తలు వాండ్లు వెనుక తీసి పోకుండాని విరాజితో ముండునెలలు
యుద్ధము చేసి తుదకు శిశుబాలవృద్ధులు సహా యావత్తు జనము
నిహతమైపోయిరి.

అప్పుడు ఆ బోయలు చేసిన యుద్ధము రాజు ప్రత్యక్షముగ
చూచినందున యీ స్థలము చాలా పౌరుషముకలిగి దివ్యవీరముట్టి
అని యీ స్థళమందు గ్రామనిర్మాణము చేయవలెనని నిశ్చయించి అరణ్య
మును నరికించి బోయలపల్లెవుండే స్థలమందే గ్రామనిర్మాణము చేయించి
యీ స్థలము దూర్వాసముని హోమము ఆశ్రమము గనుక గ్రామానకు
దుర్వారు అనే పేరు నిర్ణయించి పైన చెప్పిన దివ్యదేవస్థానముకు
వుత్తరభాగమందు సామీప్యముగానే వకేశ్వాలయము కట్టించి
ప్రతిష్ఠచేయించి గ్రామము హానికి ప్రజలను రప్పించి వారుంచో

చేసి పైరులు చేస్తున్న భూములకు పేండు సంవత్సరములు పర్యంతర
ములు స్వపన్న పర్యాయములు ద్విహాణామున కుయివృత్తిక్కరచేతుం
వారె అనుభవించేలాగు వను గ్రామానకు నిర్ణయించిన రెండు తరగా
లము ఖాంత్రముగా ప్రజలకు కౌలుయిస్తూ వచ్చులు ఆఖరు అయిన
తరువాత వను గ్రామము వారు ద్విహాణముకు కౌనుకకట్టు వము
విత్సేలాగున నిర్ణయించు కొన్ని నాళ్లు యేవి కొనిరి. యీరాఖుయీసే
మయేవి నందుకు రుఖువు.

11 వరిశాపరగశోమ ముఖు కూరు పైకోమ వృజేయంవ్యాతికి
వాయువ్యభాగమందు పరుగు దూరమున తంగటూరు అనే గ్రా
మానికి పూర్వభాగమందు అరపరుగు దూరమున నేను ముద్వతో
నదితీరమందు మూలస్థానేశ్వరుడనే యీశ్వరదేవాలయము
కలదై యున్నది. ఆదేవాలయము యొక్క రంగమంటప మొక్క
స్తంభానికి వ్రాసివున్న వాశెక్కన్నడ శిలాశాసనము.

స్వస్తిశ్రీ పూర్వవిథలు దేవరు రాజ్యంగెయుత్తరలుతల్లా
దపద్మాపశాని స్వస్తిశ్రీ మన్నహామండలేశ్వర బుబుబల వీర
నారాయణ ఆహవమల్ల దేవరు రాజ్యంగెయుత్తిరె స్వస్తిశ్రీ
పద్మ్యస్తు కాళాయుత సం॥ ౯౦౧౩నేయ ప్రభావ్ప్రత్తిసం
వత్సరద మాఘశుద్ధ పంచమి గురువారదందు తంగటూరు పూ
ర్వదిశాభాగ దక్షిణ శ్రీమూలస్థాన పాపవినాశ దేవర దేవాళ్యమా
డిసిదరు. స్వస్తిశ్రీ యమనియమ స్వాధ్యాయధ్యాన

సుస్నాన జపసమాధిశీలగుణసంపన్నరప్పు ప్రస్తుత తపోధన జపజి
యరుతమ్ముగురించి వినపొసరివల్ల శివాలయము మండపసిదరు. యీరాజు
పేరుబడిపోనే దువ్వూరు గ్రామము దినదినాభివృద్ధి అవుతూవచ్చి
నది. యిదిగాక దువ్వూరికి వాయువ్యభాగమందు ఆమడదూరమునను
ముద్వతీనదీతీరమందు యాదవరాజులు తమ విస్తారమయిన గోగణ
మును నిలిపికొని ఆగోగణమున నల్లమలను తిప్పివేపుకొని తిరుగకుము
12 ద్వతీతీరమందలి వెల్లడిస్థలానుకు తోలుకొని వచ్చి రాత్రిళ్లు వుంచుతో
నేవారు.

ఆయాదవరాజుల విస్తారమయిన గోగణములో ప్రసిద్ధి
యిన శ్వేతవర్ణముకలిగిన గోవులనుమంద పోననుంచి చెలూతోసి వాటికి
పేరుదొడ్డి అమర్చియుంచి ఆదొడ్డివద్దకావలివున్న యాదవులకు సం
రక్షణకొరకు గలందులకై నిర్మించుకొన్న పది యిరువై కుటీరములు
పరిపల్లె అనిపించుకొనుచుండెను. ఆపల్లె యీభుజబలవీరనారాయణ
మహామల్లదేవవారు తిరిగి బస్తీ గ్రామంచేసి అందు పారిపోరాదులు
(శ్రీ) ఆంజనేయులదేవాలయములు కట్టించి గ్రామానుకు ప్రజలను
రప్పించి పాలం. యేర్పాటుచేయించి ఆగ్రామము దేవబ్రాహ్మణాగ్రహా
రముచేసిరి.

తరువాయిగణపతిదేవ మహారాజు వచ్చి యీసీమ ఆక్ర
మించి యీదువ్వూరికి ఆగ్నేయభాగమందు నాలుగుపరుగుల దూర
మున వున్న మైదుకూరు అనే గ్రామము సాంతి దువ్వూరికన్నను మైదు

కూరు వెల్లడి స్థలము యినంద। నదిని వాసయోగ్యముగా చూచి
అక్కడ గణపతి దేవ మహారాజుల వారి ప్రధాని అయిన గంగయ
దేవ మహారాజు నివాసము చేసుకొని వుండి రాజ్యము యేలుతూవుం
డి ఆయన తాఖుల్లు వయొక్క కుమారుడు మురారి నారాయణ బలగ
త్తగండ గండ పెండేర ఖండనగ దేవ మహారాజు అనే ఆయన మహా
పరాక్రమవంతుడు సేనాధిపతిగా వుండెను

యిదిగాక మహా ప్రధాని గంగదేవ మహారాజు రాజ్య
భారం వహించి ప్రజాపరిపాలన చేస్తూవుండి తన యొక్క రాజధా
నిఅయిన మైదుకూరు అగ్రహారము చేయవలయునని అయవైదికి
ది వృత్తులు శ్రోత్రియముగా నిష్కరుష చేసి అగ్రహారము యి
యిందుకు రుజువు వ్రాళ పరగణే మజుకూరు పిన్న యి
13 మైదుకూరు గ్రామము యొక్క వీధినడుమ పూర్వము వున్న శిలాశాస
నము సాయంతం ద్రుతరాశ శాంతతవతే। అని వ్రాసి వున్నది

ఇందుకు గణకె సంఖ్యను శకం ౧౧౮౧ సిద్ధార్థి సంవత్సరం
అని వ్రాసి వున్నది. మకర సంక్రాంతి పుణ్యకాలే యప్పటికి ...
ష్టాధిక షట్ వృత్తియమ్ వృత్తులు ఉదక పూర్వకం అని వ్రాసి వున్న యిది
గాక యీ గంగదేవ మహారాజు వద్దని భృత్యుడైన ఖాత్తరామినాయుడు
అనేవాడు వుండేవాడు రామినాయుడు అనేవాడు మైదుకూరికి ఆగ్నే
య భాగమందు రెండు ఆమడ దూరము పినాకినీనదికి వుత్తర భాగ
మందు జ్యోతి సిద్ధనాధుడనే యీశ్వర లింగమును

కొంరగోపురములు కట్టించినాడు యిందుకు ఋజువు సదరహాదేవ
స్థానములో శిలాశాసనము వున్నది శకవరుషములు ౧౧౮ కేదు
ర్ధతి సంవత్సరమని వ్రాసి వున్నది యీగంగదేవమహారాజు కొన్ని
దినములు ప్రభుత్వము చేసిన పిమ్మట శ్రీమన్మహామండలేశ్వర త్రిపురాంత
కదేవమహారాజు అనే ఆయన వచ్చి దువ్వూరికి ప్రవేశించి యీగ్రామము
రాజధాని చేసుకొని పేట స్థలము విరివిగా వృద్ధి చేసి అక్కడ నివాసం
చేసుకుని వుండి కొంతకాలము ప్రభుత్వము చేసుకుంటూ వుండెను

యిందుకు ఋజువు కసుబేదువ్వూరికి పశ్చిమ భాగ
మందు అరపరుగు దూరమున పరగణా మఖుకూరు పైకి పోవు దా
రిన్నవరము గ్రామము నడుమ వేపచెట్టు అరుగు నాగుల కట్ట వద్ద
శిలాశాసనము పగిలిపోయినందునకు పైన వుండే మతలబు స్వస్తిశ్రీ
మన్మహామండలేశ్వర బ్రహ్మరాక్షస త్రిపురాంతకదేవమహారాజు
దువ్వూరి పట్టగంబున సుఖసంకథావినోదంబున రాజ్యము చేయ॥
14 మండగాము శకవరుషములు ౧౧౭౪ ప్రజోత్పత్తి సంవత్సరము అని
వ్రాసి వున్నది యీశాసనము మధ్యాతికె పగిలినందునకే పోయినది కను
పించ లేదు కనుక మతలబు అంతా తెలియలేదు

త్రిపురాంతకదేవమహారాజు తదనంతరమందు
యేకశిలానగరాధిధానమహారాజధాని సింహాసనాధీశ్వరుడైన
కాకతీయ్య రుద్రదేవమహారాజులు రాజ్యం యేలేటప్పుడు దువ్వూరు
ముఖ్యస్థలము చేసి యిందుకు సాక్ష్యమందు అదివరకునే

డి వృన్న గ్రామాలాదులు దువ్వారి శీమగా అనుభవము చేసెయి ఉన్నా
రి తదుపరి యమనియమ ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణా
సమాధ్యష్టాంగ యోగ నిరతులయిన శ్రీ విద్యారణ్యశంకర భారతీ
స్వాములవారు తపోమహాత్మ్యము వల్ల శ్రీశైల భ్రమరాంబికావర
ప్రసాద లబ్ధ ఐశ్వర్యమును పొంది విద్యానగరము నిర్మాణము చే
సి వీర శ్రీ బుక్కరాయ మహారాయులకు పట్టాభిషేకము చేసి ఆయన
యందు రాజ్యభారము ఉన్ని శ్రీగురుసాములవారు కైలాసవాసులై
రి తరువాత వీరశ్రీ బుక్కరాయలు పట్టాభిషేకమహోత్సవమును పొంది
రాజ్యభారము వహించి రాజ్యము చేసిరి

తరువాత నున్ను బుక్కరాయలకు కుమారుడు హరిహర
దేవ మహారాయలు విద్యానగరాధిపతి మహారాజాధిరాజ రత్నసింహాసనా
ధీశ్వరుడై రాజ్యం చేయుచూ వుండగాను హరిహరదేవరాయలకుమా
కా రుడు ప్రౌఢదేవరాయలు వుదయగిరియందు వుండి రాజ్యము చేయుచూ
వుండిరి. అప్పుడు యీ సీమ వుదయగిరి తెల్లున తెల్లుతూ వుండెను
యిందుకు బుక్కపట్ణ హోబిళము వృత్తేమ ఝుర్రరుపైకి మం॥ బలిమకూ
రు అనే గ్రామము మహా అగస్త్యేశ్వరుని దేవాలయము శిలాశాసన
ము అగస్త్యేశ్వరునికి అర్పితమైన తమ్ముళ్ళ హావతేభాగం వారు తన
అంశదాయాదులకే విక్రయం చేసుకున్నట్లు వ్రాసి వున్నది

శాలివాహన శకము 1304 అగునేటి దుందుభి సంవ
త్సర కార్తీకశుద్ధ 11 లు దినమునందు వ్రాసి వున్నది

ప్రౌఢ దేవరాయలు యీయన తండ్రి తరువాతను యీరాజు ప్రౌఢ దేవరా
యలు రాజ్యము యేలుచూ వుండగాను దువ్వూరికి ఆగ్నేయభాగమం
దునను ఆమడ దూరమునను అత్యంబరగండ సంబెటఆటుకినన్నయ
దేవమహారాజు అనేరాజు పేరనిపాడు అనే గ్రామము లోంప్రతిష్ఠి ఆ
గ్రామము తనకు రాజధాని చేసుకొని చుట్టుపట్టున కొన్ని గ్రామములను
అనుభవిస్తూ సంస్థానితుడని పించుకొని వుండెను

యీయన తండ్రి పేరు సోమరాజు యీయన తల్లి పేరు తిప్ప
లదేవి యీయన కుమారుని పేరు శివరాజు యీపిన్నయదేవరాజు
వారియొక్క ప్రధాని కెంధనవోలి ముకుంద శెట్టికుమారుడు పెంగ్గ
16 డన్న యీపెంగ్గడన్నగారు పిన్నయనగరికి కోట పెట్టించి కాలుకుసా
మీప్యముగానే వున్న గగ్గితిప్పకు పడమటను ఆటభైరవదేవరను ని
లిపి ఆదేవరకు ముత్యంతోను ద్వారపోసి యిన్నిమరిన్ని ఆప్రాంజు
చేసెతంబడెకి పెండ్లిచేసి యీసామీప్యమందునే వుత్తరభాగమున
జువ్వలు మర్రులు చింతలు మొదలయిన వృక్షాలు వనము వేయించి
నాడు మరిన్ని పెరనిపాటి గ్రామము యందు పేటకట్టించినాడు
యిందుకు రుజువు పెరనిపాటి స్థలమందు గగ్గితిప్పకు పడమటి
భాగమందు ఆటభైరవ దేవర విగ్రహము సామీప్యమున వత్యదట
శిలాశాసనములు రెండువున్నది

స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు 13౫
అగునేటి కీలక సంవత్సర శ్రావణ శుద్ధ 1౫లు శ్రీమన్మహారాజాధిరాజ

రాజ పరమేశ్వర శ్రీ వీర ప్రతాప శ్రీ దేవరాయమహారాయలు
చతుస్సముద్రాధీశ్వరుడై విజయనగరమందు సుస్థిరముగ సిం
హాసనారూఢుండై రాజ్యం చేసుచుండగాను శ్రీమన్మహామండలేశ్వర
అత్యంబరగండ సంజెలి పిన్నయదేవమహారాజు పెరని పాలను
రాజ్యము చేయుచుండగాను (శ్రీమన్మహామండలేశ్వర) పిన్నయ
17 నగరికి కొలువు పెట్టు మొకుండశెట్టి కొడుకు పెద్దన్నగాను సమస్తరాజ్యా
నుకు కర్తుడగుచు గట్టి తిప్పపడములను పండు వయు తోటలను మొదలి
టి తెల్లు జువ్వలు ఐంతలు ముత్రలు యివి మొదలయిన తోటలన్ని
వనం పెట్టు భావిత వృంటి ఆలు భైరవదేవరకు ముత్తుం చేసు ధారాపోసి ఆ
షరా. చేసేత మున్నడికి పెండ్లి పోసెను

పిన్నయకు వారి తల్లి తిప్పలదేవికిన్ని సోమయకున్ను
పుణ్యంగాను ఉన్నగాంగ నిలిపిన ధర్మశాసనము యీ ధర్మశాసనము
పాలించిన వారికి మహాపుణ్యము తెలిపిన వారికి మహాపాతకము. దీ
నికి వృత్తరము వై వృన శాసనము

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు
1390 అగునేటి కీలక సంవత్సర శ్రావణ శుద్ధ 12 లు శ్రీమన్మహారాజా
ధిరాజ రాజ పరమేశ్వర శ్రీ వీర ప్రతాప శ్రీ దేవరాయమహారా
యలు చతుస్సముద్రాధీశ్వరుడై విజయనగరమందు సింహాసనా
ధీశ్వరుండై రాజ్యము చేయుచుండగాను శ్రీమన్మహామండలే
శ్వర అత్యంబరగండ సంజెలి పిన్నయదేవమహారాజులు పెరని


పాలను రాజ్యము చేయుచుండగాను పిన్నయనగరికి కొలువెల్లు ముకుందశెట్టి
కొడుకు పొగడన్నగారు సమస్తమైన రాజ్యానకు కర్తయై వుండి గణితి తప్పపడము
18 టను ఆలు క్షేత్రవ దేవర నిలిపి భావితవ్యం చెతాల తోను ద్యానవనము పేటను
పిన్నయకున్న వారి తల్లి తిప్పలదేవమ్మగారికిన్ని పిన్నయకుమారుడు శివరాజు
గారికిన్ని పుణ్యంగాను పొగడన్నగారు నిలిపిన శాసనము యీదేవస్థానానకు
భావితాలు ను ఆచంద్రార్కస్థాయిగాను చెల్లించినవారికి మహాఫలం.
మంగళ మహాశ్రీశ్రీశ్రీ చేయుచు యీప్రకారముగా వ్రాసి వున్నది

ఈదేవరాయ మహారాయలు విజయనగర మందు రాజ్యము
చేసేటప్పుడు సంబెటపిన్నయదేవరాజు పేరని పాలుకొలు వాసముస్థానికులు
అయివుండిరి దేవరాయమహారాయలవారికి మొత్తను విజయదేవరాయలు
రామచంద్రరాయలు యిద్దరు అందు జ్యేష్ఠులైన విజయదేవరాయలువారు కొన్ని
నాళులు విజయనగరమందు రాజ్యము చేసిన తదుపరి యీయన తమ్ములైన
రామచంద్రరాయలు వారు విజయనగరమందు రాజ్యము చేయుచూవుండ
గాను యీవూరికి వాయువ్యభాగమందు మూడుపరుగులదూరమున విరు
మడక అనే గ్రామము అప్పుడు గొప్పపట్నము అయినదిగా వుండెను.

అప్పుడు ముల్లభూపాలుడు అనే ఆయన విరుమడక గ్రామానకు
పూర్వభాగమందు అనంతులనే నామము పెట్టి చెరువు కట్టించెను ఆ చెరువు
వద్ద వున్న శాసనములో చెప్పివున్న ముల్లభూపాలుని వంశం శాసనము శిధి
లము యినందున శకము వివరము గా తెలియకోదు

వంశము యొక్క వివరము

సూర్యవంశము



ఈ మల్లభూపాలుడు వెంకటనగరము వద్ద దాడితోసి

గాడు వీరు మడకతెరు ప్రతిష్ఠించిన మల్లభూపాలుడు

20 శాసనము వ్రాసిన దానిలో కొన్ని శ్లోకములు

శ్లో: వేణుమల్ల మహీపాల సర్వభూపశిరోమణే

పుణ్యాత్పుణ్యతమం ప్రోక్తం తటాకస్య దినం

ఆయుర్వృద్ధికరం నృణాం కీర్తిసంపత్కరం శుభం

తటాకబంధనాత్పుణ్యం నభూతో న భవిష్యతి

మేరోరపి విదేశ్యత్వా పాండ్యరాయ వినోదక

ఉదంతాబ్ధి సముద్రం తటాకం కృతవానసి

సరోవరం తటాకం వృద్ధయే

అనంతాఖ్యసముద్రస్య తటాకస్య మహోపమం॥
పల్లెనో విరుపమడకరాజ్యే పూర్వభాగే సమస్థితే॥
మాతాపిత్రోర్హితార్థాయ భగవతో మహం॥
భూమాతవే కృతవాన్ భూమాపాసేతుం పితాంపతిర్యధా
రాజాధిరాజ వేంకటేశ్వరదేవరాయపుత్రే సముద్రత్రితయాధినాథే
స్వత్రోత్తముద్రాంకితభూభుజం ఖేంద్ర ధాత్రిం తధాశాసతి రామచంద్రే
శాకేశాలంగాగ్ని విశ్వే నభశిచు భవనే శుక్లపక్షేత్రేయాత్రే।
ద్వాదశ్యాంఖ్యాంసువారే సుకృతి మహానంత శాఖ్యం సముద్రాక్
త్రముద్రాచనత్వప్పతుష్పి - - కులపతిర్గల్లభూపాలచంద్రా
స్వాంఖ్యాయతాం శుద్ధభక్త్యా సపదంబిత వాన్ సన్నివార్తేతటాకం
మద్భ్యం కోమహీపాలపరమం కోర్యాహా మమధర్మం మేపాలయంతి -
౨౧ పుణ్యతమస్యస్యతా॥ అని యీప్రకారము వ్రాసి వున్నది

యీరామచంద్రరాయలవారి తదనంతరమందు యీయన అన్న అయిన విజయదేవరాయలవారి కుమారుడు యిమ్మడి ప్రౌఢదేవ రాయలవారు రాజ్యం కొన్నినాళ్లు యేలిరి తరువాతను యీయనకు కుమారుడు మల్లికార్జునరాయలువారు కొన్నిదినములు రాజ్యంయేలిరి వీరియేలుబడిలోను పరగనే ముఖ్యతూరుపై కోమ్మవృషే బొర్రెడ్డి అనే గ్రామము శ్రీమన్మహామండలేశ్వర పిన్నయదేవ మహారాజులకు కుమారుడు గోపయదేవ రాజుగారికి నాయంకరానకు పాలింపించెడుగాను ఆగోపయదేవమహారాజులుంగారు తమకు నాయంకరానకుగాను మహారా

యులు పాలించిన జిల్లేడ్లగ్రామము శ్రీ అహోబిలేశ్వరులకు ఆరగింపు
లకు ధారాపూర్వకముగా యిచ్చినారు యిందుకు రుజువు జిల్లేడ్లగ్రామ
ములోను హనుమంతదేవుని విగ్రహం వద్ది శిలాశాసనము

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౧౩౫౫
౨౨ అగునేటి ప్రమాది సంవత్సర మార్గశిర శుద్ధ ౧౦ లు శ్రీమన్మహారాజా
ధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీప్రౌఢదేవరాయమహారా
యులు కావలారుడు వి॥ మల్లికార్జున మహారాయలు విజయనగరమునం
దు సింహాసనారూఢులై పృథ్వీరాజ్యం చేయుచుండగాను స్వస్తిశ్రీమతు
ర్దశ [illegible] భువనాధీశ్వర శ్రీ అహోబిల వీరనారసింహదేవునికి శ్రీమన్మహా
మండలేశ్వర పెన్నయదేవ మహారాజుల కుమారుడు గోపయదేవమ
హారాజులు యిచ్చిన ధర్మశాసనము

మహానాయంకరానకు జెల్లే జిల్లేడ్లగ్రామమును మహారాయ
లకు పుణ్యంగాను సహిరణ్యోదకదాన ధారాపూర్వకముగాను ఆచంద్రార్క
స్థాయిగాను శ్రీ అహోబిలేశ్వరులు ప్రతిదినమున్ను ఆరగింపు చేసి
ఆయారగించిన వారున్ను యీ కైంకర్యము చేస్తిన వారికున్ను శ్రీ అ
హోబిలేశ్వరులు ఆచంద్రార్క స్థాయిగాను యీ ప్రకారముగాను వ్రా
సియున్నది

తదనంతరమందునను సాళువ నరసింహరాయలు గా॥ మహా
రాయలుగారు విజయనగరమందు సింహాసనారూఢులై రాజ్యప
రిపాలనము చేసినప్పుడు యీంబ్బవలు యావత్తు మొదలైనవి

౨౩ యిందుకు ఋఋ వృత్తాంతము ఇర్కురు గ్రామాదులవారి శిలాశాసన
ములు సాళువ నరిసింగరాయ వడయులుగారు శ్రీమన్మహా మండలేశ్వర
బుగతాపితంబరాబుగారు తాలూకు మబుకూరు పైకైమవృత్తే వనిపెం
టు గ్రామము స్వాధీనము చేసిప్పండగాను బుగతాపితంబరాబు గారిత
ల్లునసుంబి బల్లాపినతిప్పనాయనికుమారుడు వీరమనాయనింగారు
వనిపెంటు గ్రామము వ్యవహారము చేసుర్తుప్పండి యీవ్వారి చెన్నరాయ
స్వామికి పగటి అవసరాలకుగాను చెరువు వెనుక కోలురాలకయి మండివా
కాత్రమాన్యం యిచ్చి శిలాశాసనము వ్రాయించినారు మవృజే వనిపెంటు
గ్రామమునకు పూర్వభాగమందు చన్నరాయని దేవాలయము వారిశిలా
శాసనము

స్వస్థిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవరుషంబులు
౧౪౦౭ అగునేటి పరాభవసంవత్సర భాద్రపద శు౧౧ అ౹౹ బల్లాపినతిప్ప
నాయని కుమారుడు వీరమనాయనిగారు సాళువ నరసింగరాయవడ
యులకు నన్ను మాయేలిక బుగతాపితంబరాబుకు పుణ్యంగాను వనిపెంటు
౨౪ చన్నరాయదేవరకు పగలు అవసరానకు చెరువు వెనుక కోలురాలకయ్యివా
నిమండి ప్పుల్లుమడి ధారవోసి యిస్తిమిగాను అష్టభోగ తేజస్వామ్యము
తోను ఆచంద్రార్క స్థాయిగాను ఆరగింపువారు అని వ్రాసివున్నది

యిదిగాక యీ దువ్వ్యాలి నైఋతిభాగమందు అమడదూ
రమున వున్న రామేశ్వరలింగము ఏదిపినాకిని తీరమునందు నదికి వుత్త
రభాగమున పూర్వము శ్రీరాముప్రతిష్ఠితమయినది యీరామయ

లింగానుకు యెదుటు నే హానుమన లింగము కలదు. ఆ స్థలము త్రేతా యుగము మొదలుకొని అరణ్యముయి వుండగాను కలికాలమున కొంతకా లము జరిగిన తరువాతను కృష్ణదేవమహారాజు అనే రాజు యీ రాజ్యం స్వాధీనము చేసుకొని కొన్ని నాళ్లు యేలెను. యీయన విద్యానగర సింహాసనాధిపతి అయిన కృష్ణదేవ మహారాయలు కాదు.

అంతకు పూర్వము కృష్ణదేవ మహారాజు అనేవారు యీ రాజ్యం కొన్ని నాళ్లు యేలెను. ఆయన వద్ద మహాప్రధాని తన్నయ్య అనే ఆయన వుండెను. ఆ తన్నయ్య అనే ప్రధానికి సమధిగపంచమ
25 హాశబ్ద మహాసామంతాధిపతి అనే బిరుదావళి కలదు. యీయనకు వేలికి అయిన కృష్ణదేవ మహారాజులుగారు పైన వ్రాసిన రామేశ్వ రలింగము వుండే స్థలమందు తత్పూర్వము హస్తినాపుర రాజధాని సింహాసనాధీశ్వరులయిన చంద్రవంశ పురాజులు నిర్మాణము చేయించి ఆలయము శిథిలమై పోయి వున్న కారణము వల్ల యీ కృష్ణదేవ మహారాజులువారు ఆ స్థలము పరీక్ష చేసి రామేశ్వరలింగానకున్ను యీయెదుటు వున్న హానుమన లింగానకున్ను చక్కగా ఆలయములు కట్టించి అక్కడ గ్రామము యిదిగడ వుంటేనే గాని దేవునికి పూజాపునస్కా రములు యధావిధిగా నడిచేది కష్టముగనుక అభ్యంతరము అవునని ఆ దేవాలయ సామీప్యమునను అరణ్యము ఛేదించి గ్రామనిర్మాణము చేయించెను.

ఆ గ్రామము ఆ యీశ్వరుని అర్పితముగా [illegible]

తపోధరులకే వశము చేసి ఆదేవుని పూజా ప్రసాదార్థములుకుగాను అక్కడ నిర్మాణము చేయించిన రామేశ్వరము అనినామధేయము చేసిన గ్రామము సర్వాగ్రహారముగాను విడచివుండెను.

తదారభ్య ఆగ్రామము స్వల్పము పల్లెఅయి దేవునికినడు బత్తావుండుగాను యీ విద్యానగర సింహాసనాధీశ్వరుడైన సాళువ నర సింహదేవ మహారాయులు రాజ్యము యేలేటప్పుడు పైనవ్రాసిన రామేశ్వర గ్రామము నరసింహదేవరాయుల వద్ద కార్యకర్త అయిన నరసానాయనింగారు రంపతెన్నమనాయుడు అనే ఆయనకు నాయంకరానకు యిచ్చివుండెను. ఆయనకు కొన్నినాళ్లు పొదుటూరు సహాగాను రామేశ్వరం గ్రామము న్నునాయంకరమునకు నడిచిన తరువాత నున్ను యీసాళువ నరసింహరాయ మహారాయులు రాజ్యము యేలేటప్పుడు నరసానాయనింగారికి వ్యవహారదక్షత ఆయన కర్తృత్వము చేతుండా తప్పించి బొంతిలో ఆరువేలవారు అయిన దాదింట్లవారు అనే యింటి పేరుతగిన తిమ్మరుసయ్యగారికి ప్రధానత్వము యిచ్చిరి.

నరసప్పనాయనింగారు కార్యదక్షుడై వుండగాను రంపతెన్నమనాయునింగారికి రామేశ్వరము గ్రామము పొద్దుటూరుసహాగాను నాయంకరానకు యిచ్చినట్లు రుజువు యేమంటేను మన్వళె రామేశ్వరము రామయదేవుని దేవాలయము ప్రాకారంగమంటపమునకు దక్షిణభాగమందు శిలాశాసనము వున్నది. శాలివాహన శకవరుషంబులు ౧౪౨౦ అగునేటి కాళయుక్తి సంవత్సర మార్గశిర బహుళ ౩౦లు దివస

మందున వ్రాసి వున్నది.

నా చిండ్లలి వ్యూరుసయ్యం గారికి వ్యవహార దక్షత ౨ యినతర్వాత
ను కౌండిన్యగోత్రము ఆపస్తంభసూత్రము యజుశ్శాఖాధ్యాయులైన
రాచూరి రాజుగారికి సోమారుడు సాంబవ గోవిందరాజులుగారికి రామే
శ్వరము గ్రామము నాయంకరముగాను స్వాధీనము చేసినంతట ఆగో
విందరాజయ్యగారు యీ రామేశ్వరం గ్రామం యీ గ్రామములో వున్న
2 శ్రీరామలింగ దేవునికి ధూపదీప నైవేద్యములకుగాను ధారాపూ
ర్వకముగాను యిచ్చినారు యిందుకు రుజువు ఆరామేశ్వరుని దేవాలయ
ములో గోపురము యెదుటను మంటపములో నిల్చి పాతివున్న రాయిపై
న శాసనము శాలివాహనశక వరుషములు ౧౬౦౦ అగునేటి ప్రభవ సంవ
త్సర కార్తీక శుద్ధ ౧౦ దివసమందున వ్రాసి వున్నది.

యీ వీరనారసింహరాయలు మహారాయలుగారి తదనంతరమం
దున యీయన కుమారుడు అయిన శ్రీ వీరకృష్ణదేవ మహారాయలు విద్యానగ
రాభిధాన మహారాజధాని సింహాసనాధీశ్వరులయి రాజ్యము యేలుచువుండ
గా యీ సీమను న్యాయముగా కొనిరి. అప్పుడు

దుప్పూరికి నైఋతి భాగమందున ఆరు ఘడియల దూర
మున వున్న పొడూరి గ్రామం యిదివరకు అనంతపురము అనే పేరు కలిగి
అందుగ గాసంవత్సరానకు రెండు వృత్తులు భూమి బ్రాహ్మణులకు యివ్వ
బ్లుతూ వుండగాను యీ యగ్రహార స్థితి యశేష విద్వజ్జనాలున్ను
భారద్వాజస గోత్రం ఆశ్వలాయన సూత్రం ఋక్శాఖాధ్యాయులైన

౨౯ కొమరుసుంగారి కేమమూళ్లు పెదతిమ్మరుసయ్యంగారికి అనంతపుర అగ్రహా
రమునందు ఏకవృత్తియిచ్చి శాలివాహనశక వరుషములు ౧౪౩౧ అగునేటి
శుక్లసంవత్సర వైశాఖశుద్ధ ౧౫ శుక్రవారాన శిలాశాసనము వ్రాయించి
నారు. యిందుకు ఋజువు శాసనము తాడూరికి ప్రతిదానముగ యున్న
అనంతపురానకు ఉత్తరము పలవూరు మూడు పరుగుల దూరమున పోళ్ల
పు॥ తుంభూర్వారుపైకి మళ్ళె అర్థ్యలు వే ములకు పశ్చిమభాగమున
చెరువుకట్టనుశాసనము వున్నది.

ఈ పూర్వారికి దక్షిణభాగమందు తెలనిమిదిపరువుల దూరమున
నమయ్యాలమలవంకూరు అనే గ్రామము శ్రీమతుకుందమూరి బోడపరా
ఋకొళయ్యగారికి సాంతంకరానుకుయిచ్చియుండగాను ఆయనతమ
తండ్రిబోడపరాఋకున్ను తమతల్లిఖియ్యసానికిన్ని పుణ్యముగాను గ్రామా
నకు పశ్చిమాన చెరువుకట్టించెను. కొళయ్య మేనల్లుడు పిన్నమరాఋ
తిమ్మయ అనే ఆయన శాలివాహనశకవరుషంబులు ౧౪౩౧ అగునేటిశుక్ల
సంవత్సర భాద్రపద బహుళ ౨ బుధవార దివసమునందు శిలాశా
సనము వ్రాయించినారు. యిందుకు ఋజువు శాసనం మలవంకూరి గ్రామా
ననడుమను భావివద్దనున్న నిల్చాపాతియున్నది.

సందికోటశీమకు చెన్నరామేశ్వరము గ్రామమందిశ్రీరా
మయదేవరకు పూజపునస్కార అమృతపడి నైవేద్యములకుగాను
౩౦ జిమ్మనీమహానిపై డెలగ్రామము సర్వాగ్రహారదత్త దానధారాపూర్వక
ముగాను నిధినిక్షేపాద్యష్టభోగ తేజస్వామ్యములు తటాకాను శ్రీకృష్ణ

దేవమహారాయలు యిష్ట్రి శాలివాహనశకవరుషంబులు ౧౪౩౬ సు
శ్రీభావసంవత్సర చైత్రశుద్ధ ౧ సోమవారం శిలాశాసనము వ్రాయించి
నారు· యీశాసనము ఖిలఖిలమై వాళామువృ ఖేదువ్వూరు పైకేమువచ్చే
రామేశ్వరము గ్రామాన రామయదేవుని దేవాలయమువలో రంగమండ
పము యెదుటనుపాతివున్నరాయిపైన కన్నడశాసనము వున్నది·

దువ్వూరికి దక్షిణం మయిాడు పరుగుల దూరమందు వున్న
తాళమాఱిపురం అనే గ్రామము పూర్వము ప్రౌఢదేవరాయలునాడు బ్రా
హ్మణులుకు యిద్దరికి సర్వాగ్రహారము చేసివుండెను· అందులక్షైషేయర్వతుల
లాంఛనాప్రాయమువు అయినది· ఆప్రౌఢదేవరాయపురమనే ప్రతినామం
కల్గిన తాళ్లమారిపురం అగ్రహారము భూమి రాయలవారిచేత ప్రతిగ్ర
హీతులైనవారు వుభయులు కొన్ని దినములు సమిష్ఠిగా అనుభవిస్తూవుండే
కృష్ణదేవమహారాయలు రాజ్యము చేసేటప్పుడు యీఅగ్రహార ప్రతిగ్ర
హీతులు వుభయులు భూమి విభాగము చేసుకొనేటప్పుడు గ్రామములో
రామయలింగానుకు వైదీక్యానుకు చేను పంతులంవరి మడియునమందుం
3| అఖండ తిరుమడి వైకుపట్లసంతకము వానుకేశవస్వామికి సగము రామ
యలింగానుకు సగము యీప్రకారము నిర్ణయము చేసి యిష్ట్రి శాలివా
హనశకవరుషములు ౧౪౩౨ అగు యువసంవత్సర జ్యేష్ఠశుద్ధ
౧౨ గురువారాన నువ్రాయించిన శిలాశాసనము యిఖివృ· తెవృగాలంకి
వెంకటగిరిశాస్త్రుల్లవారి సందు హోదిగువ పడివున్నది·

దువ్వూరికి వుత్తరభాగమునందు పరుగుదూరమునవున్న

దాసరిపల్లె అప్పుడు దువ్వూరికి చెల్లుతూ వుండెను. ఆ దాసరిపల్లెగ్రామమును పర్వతయ్యదేవమహారాజులు అనే ఆయన తన నాయంకరానకు పాలించు వుండగాను ఆగ్రామమునకు తూర్పున పూర్వము ఋషి ప్రతిష్ఠితమయిన కోన తిరువెంగడనాథునికి ఆగ్రామం నిధి నిక్షేపాద్యష్టవిధ భోగతేజస్వామ్య సహితముగాను ధారాపూర్వకముగా యిచ్చినారు.

శాలివాహన శకవరుషములు ౧౪౩౭ యువ సంవత్సరము అనివ్రాసివున్నది. ఆమలు తలనపోయినందున మరాసంతతి కనుపించలేదు. యిందుకు ఋజువు శాసనం ౧ దువ్వూరి పైకోమువృషే దాసరిపల్లె గ్రామానుకు వుత్తరము చెప్పున గుట్టపైన వున్నది.

శ్రీకృష్ణదేవమహారాజులుగారి వద్ద వ్యవహారదక్షులైనవుస్త సాళువ తిమ్మప్పయ్యగారున్ను గోవిందరాజయ్యగారున్ను వుభయులు
32 న్ను అప్పుడు ఘండికోటకు వెళ్లేటి వాళ్ళేమ౧ దువ్వూరి పైకోవం వృషే కొర్రపాడుగ్రామము శ్రీమతు ముల్లకంటి కామరాజు కొడుకు గంగరసయ్యగారికి నాయంకరానకుగాను యిచ్చి వుండగాను గంగరసయ్యగారు ఆగ్రామాన శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయము చెలపడి వుండగాను తిరుగా కట్టించినారు. యిందుకు ఋజువు సదరహు దేవస్థానము గర్భగుడి వెనుకతట్టు గోడకు వెలుపట శిలాశాసనము వ్రాసివున్నది.

ఆ గంగరుసయ్యగారు తమ పంపున దేవాలయము కట్టించిన మరుబోటి కామినాయుడు   తిమ్మానాయుడు అనే వుభయులకున్ను గ్రామానను ఖ౧ చేను మాన్యం యిచ్చినారు.

శాలివాహనశకవరుషములు ౧౪౩౯ అగునేటి యీశ్వర సంవత్సరము
అని వ్రాసి వున్నది. ఆ మీ తునక పోయినందున మాసము తిథి తెలియబడ
లేదు. ఇందుకు ఋజువు శాసనము మువ్వై కొత్రపాడు గ్రామానను చెన్నకే
శ్వరస్వామి దేవాలయము యెదుట నిల్పి పాతి వున్నది.

తరువాతను శాలివాహనశకవరుషములు ౧౪౪౧ అగునేటి ప్ర
మాది సంవత్సరమునందు శ్రీకృష్ణదేవమహారాయలు విజయనగరపట్ట
ణమునందు రాజ్యము చేయుచునుండగాను యిప్పుడు దువ్వూరు తాలూకా
అనుకువ అయివున్న మువ్వై వనిపెంట చెన్నకేశ్వరదేవుని స్థానికులు ముద్దు
రాజు ముమ్మయ చెన్నమయ్య కుమారుడు కేశవరాజు వున్న పెద్దిరాజు చెన్న
య్యను శంకరాజు చెన్నయ్యగారు మొదలైన స్థానం వారు అశేషమున్న వని
౩౩ పెంట కెరవుల పర్వతాల కొండకు పాంబో ఋషి నారో ఋషి పాలున కొండకు తూ
తూఋతు నున్న వనిపెంట పాలము పూర్వాన బం౧౹ పందుంతేనున్న యీశ్వరాలి
కింద గ్రామము గ్రామనివళ్లి అయిన తాతిరెడ్డిపల్లె పాలంపోను కెరగాలమాన్యంతూ
ర్పు చేసి స్థలం ౨౹ పుఖ్ఖయం ౨౧ పుట్ట్లు ఉన్న సర్వమాన్యముగా దినవంతముయిచ్చి
వనిపెంట శ్రీచెన్నకేశ్వరస్వామి దేవాలయానకు ప్రాకారం తూర్పు మొగసాల
కళ్ళు పుండపము కట్టించినారు.

ఇందుకు ఋజువు మువ్వై వనిపెంట గ్రామానకు పూర్వభాగాన
చెన్నకేశ్వరదేవుని ఆలయ ప్రాకారానుకు ప్రత్తారం తల్పు గోడను గాయస్థి శా
సనం శాలివాహనశకము ౧౪౪౧ అగునేటి ప్రమాధి సంవత్సర ఆషాఢ శు౧౧
ఆదివారం దివసమునందు వ్రాసి వున్నది.

ప్రమోదూత సంవత్సరమునందే శ్రీకృష్ణదేవమహారాయలు ఆనతిన సాళ్వ
తిమ్మరసయ్య గోవిందయ్య ఆదెప్ప నాయనింగారు ఉన్న పెనుగొండ రాజ్యం గుత్తి
రాజ్యం, తంగడపాలి రాజ్యం యెండికోట రాజ్యం, సిద్ధవటం రాజ్యం పొత్తపిరాజ్యం.
34 చంద్రగిరి రాజ్యం నాగమంగళ రాజ్యం మలపాక రాజ్యం రాయదుర్గము పొత్త
పి రాయదుర్గం రాజ్యం యీ రాజ్యములలోను నానా జాతులవారున్న పెండ్లిసుం
కములు యిచ్చేది సర్వమాన్యం చేసిరి.

వివాహములకి బియ్యమనేనం తెరంబరం అని వ్రాసి వున్నది.
ప్రమాది సంవత్సర ఆశ్వయుజ శుద్ధ ౧౨ వ నేటి ఉత్థాన ద్వాదశీ పుణ్యకా
లమందు ధారాపూర్వకముగా యిచ్చినారు. యిందుకు ఋజువు హాళెంపర
గణా దుర్గారు పైకోట మధ్యే రామేశ్వరము పాం రామలింగదేవుని దేవాలయం
ముందర రంగమండపానుకు దక్షిణాం ప్రైపున వున్న శిలాశాసనము కొంతశి
థిలమైన అక్షరములు అయినందున నకలు నిష్పష్టతెలియుటలేదు.

శాలివాహన శకవర్షములు ౧౪౪౧ అగునేటి విక్రమసంవత్సర
వైశాఖ శుద్ధ ౧౨ పుణ్యకాలమునందు నహాళీపరగణే దుర్గారుహోబిలిగా
కుమ అయివున్నయు వంటి బేబిరాళ్లపైవే పెరనిపాడు అనే గ్రామము ఆగ్రా
మము నకు పూర్వభాగమందున మలుపు సంబెటరాజులచేత ప్రతిష్ఠచేయ
బడిన శ్రీవెంకటనాథునికి సమర్పించినారు.

ఇందుకు ఋజువు పెరనిపాటి స్థలానుకు పూర్వభాగమందు
శ్రీవెంకటనాథుని గుంటకు పశ్చిమం వకంచా శిలాశాసనము చక్రము దిగువ
35 నను వున్నది. అందులో సంవత్సరము మాసతిథి మాత్రమే కానిశకం వ్రాసి వుండలేదు.

శ్రీ కృష్ణదేవమహారాయలు గారు ఆకాలమునందు గంజికోట వేంచేసి సీమ పోనికి
వెళ్లే వనిపెంట గ్రామము శ్రీమన్నహరి వెంకటేశ్వర బుక్కరాజు తిమ్మరాజు గార్కి
నాయంకరానుకు పాలించనవధరించి వుండగాను యూతిమ్మరాజు గారి కొర్కె
వేత్త అయిన నారపనాయని పిన అప్పో బళ్ళనాయనింగారు అవనిపెంట గ్రామము
శ్రీమత్తు మంటకంటి కామరాజు కుమారుడు అయిన రాయసము గంగరుసు
గారికి గుత్త కియ్యబడి వుండగాను ఆ గంగరుసుంగారు వనిపెంట గ్రామానకు చెర్వు
కట్టించి ఆ చెరువు కట్టిన పని వాండ్లకు అందుక్రింద తోలిన ముడికెల ౧ వడ్లు గాక
గ్రామానకు ౨౦౪ పాలము మాన్యం నగదు గ౨౪ యూప్రకారము నిర్ణయము చేసి
యీ చెలూ చెరువు కట్టు మీద పని చేస్తూంటూ ఆవర్తనలు మాన్యం అనుభవిం
ము కొమ్మని శిలాశాసనముగా యిచ్చిరి.

ఇందుకు ఋజువు శాలివాహన శకవరుషములు ౧౪౭౩ అగు
నేటి విషు సంవత్సర చైత్ర బహుళ ౩ం ౫ దివసమున వ్రాసిన శిలాశాసనం
వాళాపు దువ్వూరు పైకొమ్మడ్లే వనిపెంట చెన్నరాయస్వామి దేవాలయము
తూర్పు ప్రాకారము గోడకు సంధించి వున్నరాయి పై శిలాశాసనము.

36. శాలివాహన శకవరుషములు ౧౪౭౪ అగునేటి చిత్రభాను సం
వత్సరమునందు కృష్ణదేవమహారాజులు సమస్త పృథ్వీరాజ్యము యేలుచూ
వుండగాను రాజు భార్య అయిన శ్రీ తిరుమలదేవమ్మ గారు వాళాపు దు
వ్వూరు పోలకాపు కువ అయి వుండేటి పినాకిని నదీతీరము యున స్థలము
పూర్వము రూపు అయి వున్న రామపురి గ్రామము పట్నము మంత్రం రఘునా
థదేవుని అమృత పడ్లకు గాను శ్రీ వ్యాస తీర్థ పడయలు వారికి గ్రామము అగ్ర

హారముగా నడుపుత్తా వుండగా ఆ రావులూరి గ్రామానను దామ్మరి రాయసం
మ్రుని తిరుమలరాయుని కొడుకు రాజుల య్యప్ప కుయూయా యుత్తైటి దామ్మరి
పన్నుఆగ్రామానకు చెక్కపల్లెల వాస హాగాను ఛేయడుగతి పత్రరూకలు ౧౫ పది
హేనునన్నరా వృలూరి గ్రామములోని శ్రీ చన్నకేశ్వరదేవునికి ప్రాకారము కోట
కట్టించే నిమిత్తమున్ను సదరు దామ్మరి రాజుల య్యప్ప అనేవాడు తనయుఱుప్పై
నాల్గుకులాల వారికిన్ని సుకృతముగాను ధారాపూర్వకముగా యిచ్చినాడు.

యిందుకు ఋజువు శాలివాహన శకవరుషములు ౧౪౮౪ అగు
చిత్రభాను సంవత్సర వైశాఖ శుద్ధ ౭ యాదివసమునందు వ్రాసిన శిలాశాసన
౩౧ ము హాళాపరగణే దువ్వ్యాదికి అనుకువ గాజెక్క్లమువ్వజే కొత్తపల్లె గ్రామంపొ
లములో గ్రామమునకు నైరుతి భాగమునందు రావులూరి పాటిస్థలం ఐదరో
వనమధ్యగత పైకత ప్రదేశమునందు దిగువను వృన్నది.

పూర్వము ప్రౌఢదేవమహారాయలు రాజ్యం యేలేటప్పుడు బ్రాహ్మ
ణులకు సర్వాగ్రహారము చేసిన తాళ్లపూరమును ప్రతినామముయిన ప్రౌఢదేవ
రాయపురము కృష్ణదేవరాయ మహారాయలు రాజ్యము యేలేటప్పుడు మం
డికొట శాసనముపైన వ్రాసిన ప్రౌఢదేవరాయపురాగ్రహారమందు వృత్తివృత్తు
లదశకాలు పద్దెనిమిదింటికి యూరూరాను దామ్మరి వృదయగిరి ఉప్పరాజు
కొడుకు తిరుమలరాజున్ను తిరుమలరాయుని కొడుకు సాళువరాయుడున్ను
కొండవీటి యిమ్మడి దేవరాజు కొడుక్కు తిరుమలదేవరాజున్ను తమకు యీ
అగ్రహారాన బిల్లర కొండ్లు యిచ్చే వర్తునకు కర వృత్తిరదశకాలు ౧౮కి క౩౬ యిచ్చెకాను
కరం రూకలున్న గ్రామాన రామయ్య వింగాణకుసన్న ప్రసన్న తిరువెంగళనాథస్వా

న్ని వీరభద్రదేవునికిన్ని గుళ్లు కట్టించేని మిత్తము వాపారాధనకును తమయిరు
వయిసాలు గుకులాల వారికి పుణ్యముగాను ధారవోసి యిచ్చినారు. యిందుకేను
యీవు శాలివాహన శకవరుషములు ౧౪౪౪ అగునేటి చిత్రభాను సంవత్సర మా
ఘ బ ౧౪ లు దివసమునందు వ్రాశిన శిలాశాసనము. వాకిలి ద్వారముపైకి
మవృజే తాళ్ళవలారి పురానుకు ప్రత్యభిధానము యిన ప్రౌఢదేవరాయపు
ర అగ్రహారమునందు గ్రామానుకు తూర్పు తట్టున శ్రీ ఆంజనేయ విగ్రహానుకు
యెదుట నిలవేసి వుండే నంది రాయి పైన శిలాశాసనము

శాలివాహన శకవరుషములు ౧౪౪౯ అగునేటి సర్వజిత్తు సంవత్స
రమునందు శ్రీకృష్ణదేవ మహారాయులు వారి యేలుబడిలోని వుదయగిరి రావిడికి
నెల్లూటి మండలానికి కోటసీమహాను పెన్నకు వుత్తరము ములతిపాటి శామహాని అర
కలవేములకు ప్రతినామము యిన భైరవసముద్రమనే అగ్రహారము నందు దామ్మ
రిపోసరిగండని వరదరాజుకుమారుడు విశ్వరాజున్ను అరుగాండ గంగాధరు
నికుమారుడు కొండపద్మరాజున్ను యిరువుద్దరికిన్ని వేంటేలా యిత్తే వర్తనపన్ను
ఆపూరి గోరిసాధదేవునికిన్ని హనుమంతదేవునికిన్ని వుహోత్సవాలుకు గాను
తమయిరువై సాలు గుకులాల వారికిన్ని పుణ్యంగాను ధారాపూర్వకముగాను
ఇచ్చినారు. యిందుకు మను ఖుఖువుపరగనే దుపూర్వరుపైకి ముసునే అర్కల వేముల
గ్రామాన గోపాలస్వామి దేవాలయము యెదుట గరుడస్తంభానుకు వేసిన అర్లు
వున్నరాయి పై శాసనము శిలా స॥ తపావతుగా వున్నది. యిందుకు తారణ
సంవత్సరము అవుతున్నది.

కృష్ణదేవ మహారాయులు వారి యేలుబడి క్రిందను వుదయగిరి రావిడికి

39 వెల్లిమల్లి నాటి శాసనమునందు తెలుపుతూర్పు ముందుకు దక్షిణాం వెల్లాల గ్రామము శ్రీమదప్పయ వారదయ్యల గారి ప్రియశిష్యులు అయిన కృష్ణపిళ్లగారికి నాయంకరమునకు పాలించుచుండగాను కృష్ణపిళ్లగారి కార్యకర్తలయిన కందన వోలికకు ప్పిశెట్టిగారికి కుమారుడు అన వీరశైవాయుని వారు వెల్లాలగ్రామము ప్రభుత్వము చేస్తూవుండే ఆగ్రామాన పూర్వమయిన భీమయ లింగము మల్లినాథ దేవునికిన్ని వీరభద్రున్ని మహేశ్వర దేవరకున్ను నడిచే మాన్యము ౨౧౪౦ చేసి సర్వమాన్యము గాను యిచ్చినారు.

ఇందుకు బుజువు శాలివాహన శకవరుషములు ౧౪౮౨ అగునేటి పార్థివసంవత్సర భాద్రపద బ౧౦ సో॥ దివసమునందు వ్రాశిన శిలాశాసనము పాళెము౹౹ దువ్వూరు పైకైమవృక్షే వెల్లాల గ్రామానను భీమేశ్వర దేవాలయము పోవున్నరిమండపము పోనూ -

శ్రీకృష్ణదేవ మహారాయలు వారి యేలుబడి క్రిందను బాగలమర్రి సీమకోనికి అప్పుడు యెల్లుతూవున్న గుమ్ముడూరు గ్రామము సూర్యవంశపు రాజులు అయిన బెజవాడ పురవరాధీశ్వర మహాధవ వర్మ వంశోద్భవులైన శ్రీమన్న మహామండలేశ్వర రామరాజు బసవయ్య దేవ మహారాజుల కొమారుడు అయిన పిన్నమ
40 శివ మహారాజులుకు నాయంకరానకు పాలించుచుండగాను పిన్నమశివ మహారాజయ్యగారు గుమ్ముడూరు గ్రామము వద్దను బవివెందల పెట్టించి ఆ బవివెందల పోవుంచిన బ్రాహ్మణ్నిర్బలితానకుగాను వూరికిపడమట గెడ్డి తోటు సద్భళము చేసి ౨౨ ౪ నిర్ణయము చేసియిచ్చినారు.

ఇందుకు బుజువు శాలివాహన శకవరుషములు ౧౪౪౫ అగు

నేటి వ్యయసంవత్సర మాఘ శుద్ధ ౭ యీరథసప్తమి పుణ్యకాలమందున శిలాశాసనము వ్రాయించినారు. హాళాపరగణే దువ్వూరి ప్రైకొమవృత్తే తాన గూడూరు గ్రామానకు పడమరను పొలములో వున్నది.

తరువాతను శాలివాహనశకవరుషములు ౧౪౦ అగునేటి సర్వజిత్తుసంవత్సర ఆషాఢ బహుళ ౩ ఆదివారము దివసమునందు యిరువై నాలుగుకులాల వారి పంపునానున్న దానమున్నరి పసరిగండ చిన్నదేవరాజు కాకిపద్మరాజున్ను యీయిద్దరున్న అప్పుడు యుండే కోటగామును చెల్లె కొత్త పాటి మాన్యము దానమున్నరులకు యీటూ గ్రామస్థులయిన్నే పన్నగ ౹ ౩ నన్న కొత్త పాటి చెన్నకేశ్వరదేవునికి ధారాపూర్వకముగాను యిచ్చి శిలాశాసనము వ్రాయించినారు.

హాళా మ॥ దువ్వూరు ప్రైకొమవృత్తే కొత్తపాడు గ్రామాన చెన్నకేశవ
41 దేవుని దేవాలయం యెందులు నిలవపాతి వున్నది. తరువాతను శాలివాహనశక వరుషములు ౧౪౭౦ అగునేటి సర్వధారిసంవత్సరమునందు శ్రీకృష్ణదేవమహారాయలుగారు రాజ్యము యేలుచూవుండే హాళాపరగణే దువ్వూరికి అగుతుమ అయివున్నటు వంటి పెరని పాటి పొలములోను గద్దముపాని పల్లె గ్రామము పెరనిపాటి శ్రీ తిరువెంగళనాథునికి భోగానకుగాను సమర్పించినారు. యిందుకు ఋజువ్వయాసంవత్సర వైశాఖశుద్ధ ౧౧ దివసమునందు వ్రాయించిన శిలాశాసనపత్రము ముప్పతే గద్దము పారిపల్లె గ్రామానికి పూర్వభాగమునందు నిలవపాతివున్నది. ఆ శాసనములో సర్వధారిసంవత్సర వైశాఖశుద్ధ ౧౧ అని వ్రాసివున్నది గాని శకం వ్రాసివుండలేదు.

ఇదిగాక తాడ్లమూరుపురము అగ్రహారమందలి అంకాళిదేవిగుడి శిథిలపడి వ్యండగాను కృష్ణదేవరాయలు రాజ్యము చేయునప్పుడు తాడ్లమూరుపురము సంగలూరు యీరెండు గ్రామములను మహారాజప్రభులు ఇనాములకు పెట్టేరూకలు యీటూ పన్నెండు యీరూకలు తాడ్లమూరుపురం అంకాళిదేవిగుడి తిరుగ బాగా కట్టించి పూజాపునస్కారములు చక్కగా నడిపించేటందుకు గాను శ్రీమన్నమహామండలేశ్వర శిద్ధయదేవర దివ్యశ్రీపాద పద్మారాధకులైన అంకాళదేవి పెనుదుర్గాదేవి వరప్రసాదకులయిన అమరప్రతిపాలక అనాచారసంహారకులయిన యిండికోట రామదేవరాయుని కుమారుడు ఇరుగ లింగమున్నయిండికోటగుడి యిరుగ లింగమున్న చెలువలయిన వారు వారి జ్ఞాతులు సహా యేకస్థులై అంకాళదేవి ముఖమండపాన సింహాసనాశీనులై కూర్చుండి యీధర్మం తలచి పైనవ్రాసిన ప్రకారము కట్టుడ తీసి ధారాపూర్వకముగా యీశిలాశాసనము వ్రాయించినారు.

శాలివాహన శకవరుషములు ౧౪౫౧ అగునేటి సర్వధారిసంవత్సర కార్తీకశుద్ధ ౧౫ గురువారము వ్రాయించిన శాసనము వాలిమువృక్షే తాడ్లమూరిపురంగ్రామానికి పడమర వీరభద్రదేవుని మండపం వెనుక తాటుకూరవాడ్లో పాతివున్నది.

శ్రీవీరకృష్ణదేవమహారాయలుగారి తదనంతరము నందం శ్రీవీర అచ్యుతదేవమహారాయలు విద్యానగరపట్నంయందు సింహాసనారూఢులై రాజ్యము యేలుచూవుండగాను రాయల సన్నిధానమందు కర్తలు అయిన శ్రీమన్నమహామండలేశ్వర బుక్కరాజు తిమ్మరాజుగారు శ్రీమన్నమహారాయ

కాబార్యులయిన బోరి నాయునక్క కుమారుడు అయిన బోరి నరసానాయునిం
43 గారికి హాళీము వృషే దువ్వూరికి ఉగాుకుమ ఉయివృన్న కుంబపాపం ఆగ్రా
మము వృంబళికి పాలింబి వృండిరి. అప్పుడు నరసానాయునింగారు తనకుమా
రుడైన బోరి అయ్యపరసు అనే అతని పేరిటను కుంబపాపలగ్రామానికి
హాళాపం దువ్వూరితాలూకు మువ్వషే కల్లూరు భూములోనుంబి అంతర
గంగకాలవ పినాకిని యేటినుంబి తవ్వింప గలందులకు నిశ్చయింబి ఆకాల్వ
క్రిందను దపవందం కుంబపాపల రెడ్లు కరణాల పేరిటను యిబ్బిన దపవందం
యిందుకు ఋజువు పదరహా కుంబపాపల గ్రామమువద్ద చెన్నకేశ్వర దే
వుని ఆలయం మహాద్వారమందు పాతివృన్న శిలాశాసనము ఋజువు.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవరుషములు ౧౪౭౦
అగునేటి విక్రుతి నామ సంవత్సర కార్తీక శుద్ధ ౧౨లు శ్రీమద్రాజాధిరాజ
రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీరఅచ్యుతదేవరాయ మహారాయలు
సామ్రాజ్యకాలమందు శ్రీమన్మహానాయకాచార్యులయిన బోరి నరసానా
యునింగారు కుంబపాపల కరణం లింగరాజు వీరయ్య కుంబాల తిమ్మయ్య
పుల్లవాజ్జన్నా రెడ్డిగారు గువాబన్న పత్రం బయ్యన వరదుపోతన మొదలైన
44 న వారికి యిబ్బిన అంతర గంగకాలవ ధర్మశిలాశాసనము క్రమమెట్లన్నను
బుక్కరాజు తిమ్మరాజుగారల మాకు వృమ్మళికి పాలింబిన వ
ధరింబిన కుంబపాపల గ్రామమందు బుక్కరాజు తిమ్మరాజుగారికి నిత్య
మా తండ్రి నాయునక్క మున్నప్రణ్యవము గాను మా కొమారుడు సారిఅయ్య
పరసు పేరిట అంతర గంగకాలవ తవ్వింపే నిమిత్తము కల్లూరి యెమ్మెల్లెనవిశ్వే

సాధ నాయుడు కల్లూరి పోతిరెడ్డి పల్లపాటి నాగిరెడ్డి బండ్రెడ్డి వగైరాం కూడా లతి
మన్నెయ్య సవారప రాజు బసవయ్య సారసత్తుల లక్కయ్య వరహాల యెల్లినెట్టి మొదల
పైన కల్లూరి స్థళం ప్రజలను సమ్మతి చేసి కల్లూరి పొలము తోను బోడువాని పల్లె పో
తురాజు రాయలకి పృత్తరాన తమ్మిపేర తవ్వించి కూంచి పావన్నారి పేరిటి కాలువ తో
న్ని సంబంధం మీకు మేము కట్టుడు చేసి యిచ్చిన దసంబంధం పెల్లయిత్తు మాన్యం వగైరాం
పెరుమరాజు యర్రగుంట తిమ్మారెడ్డి గారు చేతుల వల్ల సారెడ్డి నాడు చెరువు కట్టించి
కాలువ తవ్వించి పెట్టించుకున్న దసవంధం చేను పాలంగు మాని చేను స్థళం ఆ చెరు
వు కాలువలు పరిపూర్తి చేయు చేతకలం అయితేను యీ కాలువ తవ్వించి యర్రగుం
45 ట్ల తిమ్మారెడ్డి ఆ చేను నగరికి విడిచిన నిమిత్తము ఆ వెలుగు మాని చేను స్థళాన
మీకు యిచ్చిన చేను ఖ౧ మడి మీరు కావలసిన స్థళాన ఖం౧ అక్షరాలను పెళ్ల
యిత్తు మాన్యం చేను పుట్టెడు మడి మేదు మున్నుపారువడి దసవంధం ఇచ్చి
కట్టు మడి ఖ౧కి ౧౭ యిద్దుము చెల్లును మీకు పుత్ర పౌత్ర పారంపరము న్నతి
చంద్రార్కస్థాయిగాను అనుభవించేలుట్టుగాను కట్టుడు చేసి యిస్తిమిగాన యింత
మట్టుకు బారింకేన మిన్న కాలువ తవ్వించి సుఖాన ప్రతి కేవి.

యీ ధర్మాన్నకు చేయించిన అన్యాపరుస పేరిట కాలువ యవరుత
ప్పకనడిపితి. ఆనడిపిన వారికి మాని అన్యాపరుసు దండం పెట్టును. యీ కాలువ
సాగని అన్యత యవరు ఖిలం చేసునా ఆ ఖిలం చేసిన వాని ఆ ౨కి మాని అన్యాప
రుసుకు గొడుగు పట్టే వాడు చెలుగుడు అనివిపిన శాసనము. యీ ప్రకారము
దసవందం నిర్ణయము చేసి కాలువ తవ్వించినారు.

అచ్యుతరాయ మహారాయలు గారు బుక్కరాజు తిమ్మరాజు గారి

మి॥ గారు ఉన్న రెండు సంవత్సరములు కార్యకర్తృత్వము చేసి తరువాతను శ్రీ
46 మున్నవేమండకేశ్వర సలకరాజు పెదతిరుమలయ్యదేవమహారాజులుంగారు
కార్యకర్తృత్వము యిచ్చి వుండగాను సలకరాజు పెదతిరుమలయ్యదేవమహా
రాజులుంగారు శ్రీ మున్నవేమండకేశ్వర జగత్తాపితంచి రాజు రంగయదేవమ
హారాజులుగారికి పాళెపు దుర్గ్గారుపోతె అగ్రాలు కమవారయి వున్నట్టువంటి
రామేశ్వరం పొద్దుటూరి గ్రామములు వ్రాసి వారికి పాలించి యిచ్చినందున.

అప్పుడు పొద్దుటూరు గ్రామము పోతె మహాలా అయివెళ్లితేను
వున్నట్టువంటి గోపవరం గ్రామములోను వాగుమడుగు ఏరంగారెడ్డి అనేవాడు
శ్రీ ఆంజనేయస్వామి విగ్రహమును నూతనంగా ప్రతిష్ఠచేసి ఆ స్వామివారికి నైవే
ద్యానకు నడిచేటందుకు గాను మాన్యము యివ్వవలసినది అని జగత్తాపితంచి
రాజు రంగరాజు గారితో మనవి చేస్తున్నందున రంగయదేవమహారాజులుగారు
చిత్తగించి గోపవరం గ్రామాన తత్పూర్వం ఆంజనేయస్వామికి నడిచే మాన్యము
౨౦। యేడు మున్నవ్రాసి పుత్రంలత్కన వేసి స్థళంతోను వున్న మాన్యము
యిచ్చినారు.

ఇందుకు ఋజువు శాలివాహన శకవరుషములు ౧౪౫౫ అగు
నేటి విజయ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ౧౦లు దివసములందు వ్రాయించిన శిలా
శాసనము పాళెపురగణే దుర్గ్గారితాలూకు ముందే గోపవరం
47 గ్రామములో శ్రీ ఆంజనేయుల దేవాలయము ముందు దిగువన వున్నది
అచ్యుత దేవమహారాయులు రాజ్యం యేలేటప్పుడు కాయలకుంట్లసీ
మలోనికి చెందిన ముందే చెన్నగురంపాలూరు గ్రామము రాలెపాలెములో

పట్టె సుంకరప్పనాయునికి నాయంకరానకుగాను పాలించుచువుండెను. అప్పుడు ఆ ఉపం సుంకరప్పనాయుడు తన గురువాలూరి గ్రామమును శ్రీమతు పుష్పగిరి శ్రీవిద్యానాధ దేవులకి మిడుతూరి పొలిమేరను వేయుటకు గల్లుమడి చేను ౨౦౧౦ అక్కరాలనే పెండుమయి చేను ధారాపూర్వకముగా యిచ్చినాడు.

ఇందుకు ఋజువు శాలివాహన శకవరుషములు ౧౪౭౮ అగునేటి దుర్ముఖి సంవత్సర మార్గశిర శుద్ధ ౧౨ సోమవారం దినమున వ్రాసిన శిలాశాసనము హాళపరగసె దువ్వారి పైకొమ్మపై తనగురవలూరు తన్నూరు తాలూకా పైకొమ్మపై వత్తలూరు కామలాపురం తాలూకా పైకొమ్మపై మిడుతూరు యామాడు గ్రామముల సరిహద్దునున్న పొలంలో సగంపాతి వున్నరాయి పైదశాసనం వున్నది.

శ్రీ వీర అచ్యుత రాయమహారాయుల వేలుబడి శాలివాహనశకవరుషములు ౧౪౭౮ అగునేటి దుర్ముఖి సంవత్సర పుష్యశుద్ధ ౧౨ దివసమందు శ్రీమతు స్వస్తి శ్రీ పర్వత శ్రీ స్వయంభు లింగ చక్రవర్తి శ్రీమల్లికార్జున దేవర దివ్య శ్రీ పాదపద్మారాధకులైన శ్రీశైలసంపిటి దేవాప్రదివి మహాత్మ్యములున్నట్టిన సిద్ధబత్తి వృత్తి. స్వస్తి సమస్తజన వినుత పంబాశతాల్లాటి భూమండల విస్తీర్ణ అనేక భూరిగుణగణాలంకృత సత్యాభాషా హరిశ్చంద్రులైన విపుల వీరవీరసింహాసన వీరభుజ వీరభల్లాల విజయధర్మ ప్రతిపాలకులైన స్వస్తి సమస్తజనా నూతన మాలికా ప్రశస్తసహితులైన శ్రీమద్గిరీశ్వర దేవర గౌరదేవర దేవ దివ్య శ్రీ పాదపద్మారాధకులైన యామా పై ఆరు దేశాల పెత్తంద్రు శెట్టినున్న ఘండకాట్ల శామంతుల బేరబడ్డ

పెన్నబడి ముల్కినాడు కోనాడు సకిలి శీమ మొదలయిన వుండె కొల్లలకు దేశా
లవారం మగమలు సర్వమాన్యం చేసి యిచ్చి యీధర్మానకు తప్పె మగమలు య
వరుకొన్నాను గంగవొడ్డు బ్రాహ్మణులను వధించిన పాపాన పోదురని వ్రాసిన శిలా
శాసనము లున్నవి. వాలిపు॥ దువ్వూరి పైకి ముప్పది కామనూరు గ్రామాన
గోపాలస్వామి దేవాలయము యెదుటి యీశాన్యము వైపున పాతి వున్న శిలా
శాసనము.

49 ఈ అచ్యుత దేవమహారాయలు విజయనగరమందు రాజ్యం
యేలుతూవుండి అప్పుడు యిందు కోలాశీమకు వెల్లుతూ వున్నయువంటి వాళా
పరగనే దువ్వూరి పైకి ముప్పది నెరవాడు గ్రామము రాయసన్నిధానమందు
వుండే పెనుగొండ వీరపట్న అనే అతనికి అమరానకు గాను పాలించి యిచ్చి
వుండగా వీరపట్నాతనకు రాయలు పాలించిన నెరవాడు గ్రామము మహారాయ
ల అనతిని శ్రీ కొళహాస్తీయీశ్వరునికి అమృతపడి ఆరగింపులకు గాను
నిధి నిక్షేపాద్యష్టవిధ భోగతేజస్వామ్యములతో కుండాను ఆచంద్రార్కస్థా
యిగా నడుచునట్లుగా సమర్పించినాడు.

ఇందుకు బుబువ్వ శాలివాహన శకవరుషంబులు ౧౪౫౪
అగునేటి దుర్ముఖి సంవత్సర మాఘ శుద్ధ ౨లు దివసమందు వ్రాయించిన
శిలాశాసనము. వాలిపు॥ దువ్వూరి పైకి ముప్పది నెరవాడు గ్రామము నైఋత్యము
న నిలవ పాతి వున్నది.

(శ్రీ) అచ్యుత దేవమహారాయలుగారు వాళాదువ్వూరికి పరగణా
కు చెల్లే మ॥ శివపురం గ్రామము రాయలు యేలుబడిన శ్రీమన్నహా మండ

కేశ్వర బుక్కరాజు తిమ్మరాజు య్యగారికి స్వాధీనము చేసియున్నవుండ
కంగాను బుక్కరాజు బసతిమ్మరాజుగారు శివపురము గ్రామము పెరనిపాటికి
తూర్పున కొండమీద వేంచేసివున్న శ్రీ తిరువేంకటనాధ దేవునికి నిత్యానికెకు
సమర్పించిరి.

ఇందుకు బుజువ్వ హాళా పం దువ్వారి పైకొమువృషే శివపురం
గ్రామానికి తూర్పున ఈశ్వర దేవాలయానికి దక్షిణం వైపున వ్రాసివున్న
రాయిపై శాసనం శాలివాహన శకవరుషములు ౧౪౬౧ అగునేటి వికారిసంవ
త్సర మార్గశిర బ౧ సోమవారము దినమున వ్రాసిన శిలాశాసనము.

ఈ అచ్యుత దేవరాయుల వారి తదనంతరమున శ్రీ వీర సదాశి
వదేవ మహారాయులుగారు విద్యానగర పట్నంయందు వజ్రసింహాసనారూఢు
లై పృధ్వీసామ్రాజ్యము యేలుచూవుండగాను రాయరాజువకు వెల్లెవ్వదయ
గిరిరాజ్యము యేలుచూవుండగాను రాయరాజువకు వెల్లేటి దయగిరిరాజ్యము
యుండి కోటశివమహానురామేశ్వర పొద్దుటూరను పొద్దుటూరికి అప్పుడు మహరా
అయి వెల్లుతూ వున్నటువంటి గోపవరం అనే గ్రామం శ్రీ మద్వైద మార్గ ప్రతిష్టా
పకాంతాచార్యులయిన వాదూల గోత్రం ఆపస్తంబ సూత్రం యజుశ్శాఖాధ్యా
యులైన కందాళ దేవరాజాచార్యుల కుమారుడు అప్పంగారు అనే ఆయనకు
౨॥ సర్వమాన్యముగాను దాన కాలమునందు తామ్రశాసనములు వ్రాయించియున్న
వుండగాను గోపవరానకు నరసగోపరమనే ప్రతినామధేయము చేసి కందాళ
అప్పంగారు సర్వమాన్యముగాను అనుభవిస్తూవుండి యీ సర్వమాన్య అగ్రహా
రమందున అప్పగారు కౌస్యప గోత్ర ఆపస్తంబ సూత్ర యజుశ్శాఖాధ్యాయులు

నైన భోజనపల్లి రంగయ్యగారి కుమారుడు నారాయణ అయ్యగారికి సర్వమాన్యముగా కొంత మాన్యము ధారాపూర్వకముగా యిచ్చినారు.

ఇందుకు ఋజువు శాలివాహన శకవరుషములు ౧౪౬౪ శుభకృతు సంవత్సర కార్తీకశుద్ధ ౧౨ దివసమునందు వ్రాయించిన శిలాశాసనము పాళెం పు॥ దువ్వూరి పైకాము వృత్తి ప్రాథ్యులారికి వృత్తరము ము॥ గోపవరం గ్రామములో హనుమంతదేవాలయం యెదుట శిలాశాసనము వున్నది.

శ్రీ వీర సదాశివదేవ మహారాయలు గారి యేలుబడిన హృదయగిరి వరితాలనకు చెన్నబాగల మర్రి శాము కోని పాళెం పు॥ దువ్వూరి పైకాము వృత్తి మడూరు గ్రామం ఆపస్తంభసూత్ర యజుశ్శాఖాధ్యాయులైన రామరా

౫౨ పెదకొండయదేవ మహారాజుల కుమారుడు అనతిమ్మయదేవ మహారాజులుగారికి సామంతరానకు యిచ్చివుండగా ఆయన స్వముద్వేద మార్గ ప్రతిష్ఠాపనోభయ వేదాంత పరమహంస పరివ్రాజకాచార్యులయిన శ్రీ మంజుళ్ల గోపజియ్యంగారి శిష్యులు పరం కుమ కొత్తమ్మగారిని శ్రీ అహోబిళానను శ్రీరామానుజకూటం పెట్టిస్వామి సదాశివదేవ మహారాయలుత మకు సామంతరానకు పాలించిన మడూరు గ్రామం స[illegible] హిరణ్యోదక దాన ధారాపూర్వకముగాను త్రివాచకంగాను త్రికరణశుద్ధిగాను నిధి నిక్షేపాదృష్ట సిద్ధ భోగ తేజస్వామ్యములతో కూడాను శ్రీ అహోబిలేశ్వరుల సన్నిధిని ధారపోసియిచ్చినారు.

ఇందుకు ఋజువు వాళ్ళ పు॥ దువ్వూరి పైకాము వృత్తి మడూరు గ్రామానకు పశ్చిమాన వుల్లు పోతున పూడి ఉన్న శిలాశాసనము.

శాలివాహనశక వరుషములు ౧౪౬౬ అగునేటి క్రోధి సంవత్సర భాద్రపద శు
౧౨లు వ్రాసి వున్నది.

యీ వీరసదాశివదేవమహారాయలుగారు శ్రీమన్మహామండలేశ్వర
రామరాజు తిమ్మయదేవమహారాజులకొమారుడు బసతిమ్మయదేవమ
హారాజులుగారికి మువ్వజేపల్లెపాడు గ్రామము నాయంకరానకు పాలించి
వుండగాను బసతిమ్మయదేవమహారాజులుగారు యీపల్లెపాటి గ్రామము
శ్రీఉమాకాళేశ్వరులకు గంధతస్సూర్తి పత్రకర్పూరం కుంకుమపుష్ప పరిమ
ళాలకుగాను శాలివాహనశకవరుషములు ౧౪౬౭ అగునేటి విశ్వావసు
సంవత్సర చైత్ర శు ౯లు శ్రీరామనవమి పుణ్యకాలమునందు ధారాపూర్వ
కముగాను యిచ్చినారు.

యిందుకు బుజువు మాలాపం దువ్వూరి పైకా మువ్వజేపల్లెపాడు
గ్రామమునడుమ మన్నకేశ్వరుల దేవాలయం గర్భగుడియెదుట శిలాశాస
నము వున్నది. సదాశివరాయమహారాయలుగారి తమయేలుబడికై
న్లె నిడుమువ్వి గ్రామము శ్రీమన్మహామండలేశ్వర రామరాజు తిమ్మ
యదేవమహారాజులుగారికి అధికారం వుండ తిమ్మయదేవమహా
రాజు ఆవుల మందలకు సామీప్యమునకు సమహాముగా వచ్చి
ధ్వనులు చేయుగా కొన్ని గోవులు బెదరి వేగలనుకేలగ దాకున్కొని
పారి పోయినవి.

అప్పుడు కాటమరాజు పినతండ్రి అయిన పోలమరాజు
ఒకయూంబ బాణము సంధానము చేసి వేసినందున ఆ బాణము సమూ
పాము కో వుండే పెంపుడు బలుకకు తగిలి ప్రాణము విడిచెను.
ఆ బలుకకు కాళ్లకో గజ్జెలు అందెలు వుండేది పోలమరాజు యూబ
~~[illegible]~~ యిది పెంపుడు బలుక అని నిశ్చయము చేసెను.

అంతలు ఆ సామీప్యమున వున్న కిరాతకులు ఆ
నల్లసిద్ధి రాజుగారు వుంచుకొన్న భాగము దాని వద్దకు తోసికొని పోయి
బలుకను తాకైంకొని పోయి * అగపర్చిన బలుక తప్పి వచ్చినంతలు
అన్యాయముగా కాటమరాజు పినతండ్రి అయిన పోలమరాజు
బాణ ప్రయోగము చేసి చంపినాడని చెప్పినంతలు అదిబాలా
దు: ఖిస్తూ రాకై అరణ్యము కో వుండే క్రూర మృగాలను వధచేసే
టట్టు గాను చేటులాడుతూ వుండే కాటమరాజు గారి గోవుల

సు నన్ను వధియింతమని వుపదేశించెను గనుక ఆకిరాతకులు
కాటుమరాజు వద్దకు వచ్చి మేము సామాన్యముగ మృగములను
వధ చేసుకుంటు జీవనము చేస్తున్నామని మనవి చేసినంతట కాటుమ
రాజు ఆనతకు వింటి శిలవృయిచ్చినందున ఆకిరాతకులు అరణ్య
మధ్యమునందున మృగాదులను చంపినట్టుగా వుండి కొన్ని గోవు
లనుగుండుతో వధచేసిరి.

ఈ సమాచారములు కాటుమరాజు విని చాలా ఆ
గ్రహముతో ఆకిరాతకులను చంపించి తదారభ్య నల్లసి
“ద్ధరాజు గారికి యివ్వే పుల్లరి యివ్వకని చెప్పెను. అంతట నల్ల
సిద్ధరాజుగారు పుల్లరియివ్వమని అందుకు ఆవులమం
దలలో వుండే కోడెదూడలు తమకు తోలి అంపించమని
వర్తమానం అంపించగా అందుకు కాటుమరాజుగారు
మాశీమలోను ఆవులమందలకు నిర్బంధిగా వుండిన
ట్టయితే మాకు పుల్లరియివ్వవలసిన కర్తవ్యము.
అటుగాక మీ దేశములో వుండే కిరాతకులు మా
ఆవులమందలకు వుపద్రవం చేసి కొన్ని ఆవుపసులని హార
ణముగా వధించినారు. కనుక మేము పుల్లరియివ్వవలసిన
నిమిత్తము లేదని ఖండనగా వ్రాసి పంపినందున ఇదివరకు
మందలలోవున్న కోడెదూడలను తోలుకరమ్మని కొంత
సైన్యమును నల్లసిద్ధరాజు పంపించినందున వారు వచ్చి

కోడెలను తోలుక పోవచ్చినంతలు కాటమరాజు వారు వచ్చిన
సైన్యమును లక్ష్యము చేయక తిరుగ కొట్టినారు గనుక వారు
తిరుగ నల్లసిద్ధిరాజు వద్దకుం బోయి యీ వర్తమానములు చె
ప్పుక చేసినంతలు నల్లసిద్ధి భూపాలమహారాజులుగారు ముఖ్య
సేనాధిపతి అయిన రణతిక్కనతో కూడా కొంత సైన్యమును
కూర్చి కాటమరాజుగారు ఏ సమాధానముగా కోడెలు యిచ్చి
నట్టయితే వృత్తమం అటుకాని పక్షమందు వారిమీద కార్య పెట్టి
67 వృన్న కోడెలు యీవత్తు మళ్లించుకరమ్మని పంపించిరి.

అదే ప్రకారము సేనాధిపతి రణతిక్కన వచ్చి సమా
ధానముగానే విహితముతో యిప్పుడు యిచ్చే ప్రకారము
మందలలో కోడెలను యిప్పించవలసినదని కాటమరాజు వద్దికి వర్త
మానం అంపించగా వారు అనుకూలించక ప్రతియుటంబి
వృత్తరము యిచ్చినందున కార్యతిక్కన యుద్ధసన్నద్ధుడాయెను.
యీ యుత్త్యము విని కాటమరాజు వారున్ను వారికి విహితులై
నవారిని కొందరిని సహాయముగా కూర్చుకొని బలిమిగల
ఆవులు మేపేటి నకోడెలు సహా వెంట కూర్చుకొని యుద్ధసన్నా
హమ్మై నిలిచిరి గనుక వుభయపక్షముల వారికి అఘోరము
యిన యుద్ధమాయెను.

ఆ యుద్ధసమయమందు కాటమరాజు వారిగొల్లలు
యుద్ధభూమిని వచ్చినిలిచి యమిరి సైన్యములో కొంత మందిని హతం

చేసినది. ఇంతట రణతిక్కన కార్యంనిర్వహించవేక తిరిగి స్థళం
గానికి చేరబోయెను. ఇంటివద్ద భోజన సమయమందు తిక్కన
భార్య తాను స్నానం చేసే రహస్యస్థళమందు రణతిక్కనను
స్నానానికి వెళ్ళవద్దంటి స్నానము చేయుమని చెప్పినంతట
అతను ఆ స్థలానికి పోయి చూచి ఆడంగులు స్నానము చేసే
రహస్యస్థళమందు నాకు వెళ్ళవద్దంటిన కారణము యేమి అని
అడిగినంతట తిక్కన భార్య ప్రత్యుత్తరము యిచ్చినక్రమము.
ఏ స్థళమందు అయితే యేమి! రూపభేదం వల్ల విశే
షం లేదు గనుక యిక్కడనే స్నానము చేయవచ్చును అని చెప్పి
నంతట తాను కార్యము గానుంచి తిరిగి వచ్చినందున భార్య
యీ మాట చెప్పినది. అని తెలుసుకొని స్నానానంతరము
భోజన సమయమందు తిక్కనకు తల్లి విరిగిన పాలు వడ్డిం
చినందున అతడు చూచి విరిగిన పాలు వడ్డించిన కారణము యే
మని అడుగగా యీ దినమందు మన గోవులున్న మేతకునెవ్వ
పోయిన పొలానికే పోయి వచ్చినవి అని చెప్పినది.
కనుక తాను కార్యము గానుంచి తిరిగి వచ్చినందు
నయిందుకు ప్రత్యుత్తరముగా తల్లి ఆ మాట చెప్పినది అని
గ్రహించినవాడై భోజనోత్తరమందు తిరుగ కొంత సైన్య
మును కూర్చుకొని యుద్ధానికి పోవునప్పుడు తల్లి తన
భార్యను పిలిచి పూర్వము నచేత ఖడ్గరాజు నాపేదతృతిగా

వేరే పద్యము చెప్పవలెనని వృద్ధుడింకా నాలుగు చరణములు
చెప్పినాడు. అది యేమనంటే.

సీ. — ధైర్యంబు నీ మేన దగిలి యుండుట జేసి
చలియించె మందరాచలము దిరిగె
గాంభీర్యమెల్ల నీ కడనె యుండుట చేసి
కాకుత్స్థ వార్ధి కట్టుబడియె
అల లక్ష్మి నీయందు నలరి యుండుట చేసి
హరి బాయి బలిదానవుడిగి పోయె
ఆకారమెల్ల నీయందు నుండుట చేసి
మరుడు ధూర్జటి కంటి మంట గ్రాగె.

69 యీ ప్రకారము భట్రాజు నాల్గు చరణములు చెప్పినందున అతని
కి యెనిమిది వేల వరహాలు యిచ్చినాను. ఈ పద్యమునకు యింకా
నాలుగు యెత్తుగీతలు చెప్పవలసినది. అది నేను సజీవుడనై యుం
డగా చెప్పవేడ [illegible] గనుక నిలిపినాడు. తరువాత నాలుగు యెత్తుగీ
తలు పూర్ణముగా చెప్పితేసుక [illegible]. అప్పుడు ఆ భట్రా
జుకు మరిన్ని నాలుగు వేల వరహాలు యిప్పించవలెనని చెప్పినంతలు
ఆ ప్రకారము అంగీకరించిరి.

అంతలు తిక్కన భార్య పెనిమిటిని కూర్చి చెప్పినమాట
యుద్ధరంగములో నుంచి తిరిగి రావడము వేదు [illegible] జ్ఞాపిస్త్రీ
గదా! తమ్మున [illegible] దేహములున్నంచె బుద్ధి చెదుగను కయిప్పుడే

సెలవ్వు యివ్వని అడిగినందున నీకు అనుకూలం అయితే ప్రత్యమ పక్షమే అని సమాధానం చెప్పి తాను యుద్ధానికి తరలి వెళ్ళి వచ్చి కాటమరాజు వారి సైన్యముకు సుముఖుడై కొర్యాపెట్టి అయినా పైన యుద్ధము చేసి అనేకమందిని హతం చేసి రణతిక్కనకు కైవ బలం తప్పినందున శత్రువుల చేత తాను వీరస్వర్గమును పొందెను.

ఈ సమాచారము పూర్వమందు రణతిక్కనకు స్మృతిగా చెప్పిన పద్యం నాలుగు చరణాలుకు పద్యం సంపూర్ణముగా చెప్పిన నాల్గు యతిగీతాలు

గీ॥ తిక్క దండనాథ దేవేంద్రపురమున
వరుగు పెరిగి నగము దిరుగుచుండె
అబ్ధికెల్లు బాసె అమృతకర దారె
మరుడు మళ్ళి ఖుల్లె మగలరాజ!

ఈ ప్రకారము భట్రాజు పద్యము సంపూర్ణముగా నాల్గు యతిగీతములు రణతిక్కన తల్లి వద్దకి పోయి చెప్పగా ఆమె బహు సంతోషురాలై నా గర్భమందు పుట్టిన పుత్రుండు సుపుత్రుండని భట్రాజు రణతిక్కన పూర్వమందు చెప్పిన ప్రకారముగానే నాల్గు వేల వరహాలు భట్రాజుకు యిచ్చి మరిన్ని తగిన బహుమతులున్ను చేసెను. అంతట రణతిక్కన యొక్క భార్య తన పతియైన రణతిక్కనతో సహగమ

నము చేసే నిమిత్తమై సతేల స్నానము చేసి అనేక దానములన్ను
బ్రాహ్మణులకు ఇచ్చి రణభూమిని ప్రదక్షిణ నమస్కారములు చేసి
తన పతి యొక్క కళేబరము గురుతు తెలియక తన పడక వున్నందున స్వా
మిని ప్రార్థించి నేను పతివ్రతను అయితే పతి యొక్క శిరస్సు
తన వడిన నిశ్చయము చేసి కొని రణతిక్కన అనినంతలు
ఆ రణతిక్కన శిరస్సు యుద్ధభూమిని పడియున్న కళేబర
ముల మధ్యనుంచి పైకి ఎగిసి నడిగనుక ఆ శిరస్సు గురుతు
పట్టి తీసుకవచ్చి అందుతో కూడా అనుగమనం చేసినది.

71 * కాటమరాజు వారి సైన్యముతో పాటశేషము అయిన
యాదవులు యుద్ధరంగమునందు తమతో కూడా నిలిచి శత్రు
వులను హతం చేసిన వారి యొక్క రూపములు శిలలపైన చెక్కించిన
వీరులు అనే ప్రతిమలు తాలూకు ముఖ్యకూరు సగలపాయకేట్లు
ముప్పై కుంభగిరి అనే గ్రామము వద్ద వున్నవి. ఇదిగాక యుద్ధ
రంగమున ప్రాణములు వదలి సద్గతిని పొందిన గోగణముల
యొక్క శిరస్సులు శృంగములతో కూడా తీసుకవచ్చి వాటి
కి పసుపు రాచి నిత్య సాంబ్రాణి ధూపములు ఇచ్చి యుండ్లో
వుంచుకొని ఇదిగాక గోవుల ఆకృతిగా శిలలపైన చెక్కించి
అవి నిన్న వకే స్థలమందు వుంచి పూజలు చేస్తున్నారు. ఆ శిలలు
వుంచిన స్థలానుకు జనులు ఆవుల మాల అని చెప్పుతుంటు
న్నారు. ఆ ఆవుల మాలె పద్ధపైన చెప్పిన యాదవులు ప్రతిసం

వత్సరము ను తాళమేళములు పంబజోళ్ళు వీరతాళ్ళు జవి డికెలు, పురవనమద్దెళలు యీ వాద్యములతో సంభ్రమము చేస్తున్నారు. ఈ సంభ్రమానుకు వారి సంబంధీకులైన వారున్ను వారు కట్టించిన ఆవుల మూకెయందు అభిమానము గలవారు యెంతదూరములో వున్నా గాని వారినిపిలువనంపించుగా + పాంగెస్తులు అని వాడుకున్నారు.

72 అలాగంటే పాంగ్యస్తులు అయిన వారికి పసుపు, కుంకుమను అక్షతలు కట్టి సంభ్రమం తేదినము నిర్ణయించి కట్టి పంపించి వారిని పిలువనంపించి అందరు గుంపుకూడి ఆవుల మూకె వద్ద సంభ్రమము చేసేటప్పుడు పాంగ్యస్తులు అయిన వారివో వారి వారికి తానకములు అనే నిర్ణయము కలదు.

తానకము నగాయేమంటే యెల్లయెద్దు తానకం, బొల్లెద్దు తానకం బోడియెద్దు తానకం కర్రెద్దు తానకం పైయెద్దు తానకం. ఈ ప్రకారము అనేక తానకం అనే నిర్ణయము కలదు. తానక సంజ్ఞ ఏమంటే యెర్రెద్దు తానకం వాడు ఆవుల మూక వద్దకు వచ్చి నిల్చి వున్నప్పుడు పంబకారు అంటే పంబజోడు వాయించేవాడు వచ్చి యెర్రెద్దు పరాక్రమము దలచి ఆ ఆవు పేయలు నీరుద్రావుట గంతులు వేయుట యెక్కడెక్కడ తిరుగుట మొదలు యుద్ధరంగంబులో చేసిన పరాక్రమము సహాగా పాగడితే ఆ తానకం అనుసరించి

న్నుండే వానికి శివం వచ్చేది కలదు. ఈ ప్రకారము కొంతసేపు
తాండకములు పాడిన తరువాత కాటమరాజు వారి పరాక్ర
మము మున్ను సంద్దులు అని పాడేది కలదు. ఈ సంభ్రమము లో
కు ఇండ్ల వద్ద పండుగ శృంగ సహితము వైన గోశిరస్సులు దెబ్బ
వలాపె హోమం చేది కలదు.

73 అందుకు శనగలు, పెసలు, సాన వేసి శిలపైనవుండే
ఆవుల ప్రతిమలుకున్న దేవరావులు అనే గోశిరస్సుల కున్నూ
నైవేద్యం పెట్టింపు అపన్నారం ప్రదతి పున్న గావుల కు అను
పించేది కలదు. ఈ సంభ్రమము పేరు ఆవు.. పరువు అని
వాడుకొనే వారు. ఈ కాటమరాజు కైఫీయ్యతు తాలూకు
మజుకూరు కాత్తూరు పాయకట్టు వెంకటే పట్టుపురావి
కైఫీయ్యతు లో నున్న హో ఖిళం పాయకట్టు ముప్పశై యిప్పి
రాళ్ల కైఫీయ్యతు లో నున్న సగిలి పాయకట్టు ముప్పశే
కుంభగిరి అనే గ్రామము కైఫీయ్యతు లో నున్న ప్రాసిప్పున్నది.

ఈ వల్ల సిద్ధి దేవ మహా వమహారాజుల దినాల లో వుత్త
రదేశ మందున రామగిరి నుంచి పెదవీర మల్లరాజు చినవీర
మల్లరాజు అనే రాజులు ఉభయులు సిద్ధవటం నుకు తూర్పు
రెండు ఆమడల దూరమయిన వెల్లాల శీమ కేతున్న సిద్ధవటము
తాలూకా కున్న పర హద్దునను సోమశిలగండి పూర్వ
పావాని అయిన పినాకినీ నదికి ఉభయ పార్శ్వములయందు

వృత్తర దక్షిణములుగానున్న కరతకొండ మల్లెంకొండ అనే పర్వ
తప్రదేశములకు మృగయావినోదార్థులయి వచ్చి గండికి వృ
త్తరభాగమందున వృన్న మల్లెంకొండ బాల్పన రెండు పరువుల దూ
174 రమున వేలామిడికోన అని చెప్పుతోబడేటి కొండవరిహా వేలుపడేరిం
దను పంచలింగములు ప్రతిష్ఠించి యీ దేకోనకు పశ్చిమభాగమం
దు రెండు పరువుల దూరమున పినాకినీనదీ తీరమం[illegible] లింగాలకోట
అనే కోట కట్టించి అక్కడ గ్రామము బస్తీచేసి యింటింటికి వకలిం
గస్థాపనచేసి తాము లింగధారులైకొన్నిదినములు ప్రభుత్వము
చేసిరి.

నల్లసిద్ధిచోళమహారాజులకున్ను పొత్తపిదేశాధిప
తులైన మల్లసోమేశ్వరదేవరాజులకున్ను దాంగలసానిగ్రా
మానికి పశ్చిమభాగమందు బాహునది పినాకినీస్థలమందు
యుద్ధము సంభవించినప్పుడు పెదవీరమల్లరాజు చినవీరమ
ల్లరాజు వుభయులున్ను నల్లసిద్ధిచోళమహారాజులతో
కూడా సహాయముగాను పోయి యుద్ధరంగమందు వీర
స్వర్గమును పొందిరి. ఈ పెద్దవీరమల్లరాజు కుమారుడు
శివమహాదేవరాజు కొన్ని దినములు లింగాలకోటలో వుండి
ప్రభుత్వము చేస్తూవుండినప్పుడు ఆయిన బావమర్ది అయిన
రామరవద్దేవరాజుకు గంగరాజు అనే కుమారుడు వుండగా
పూర్వమున వుత్తరదేశమందు వుండు వకోటలో ప్రభుత్వ

ము చేసే రాజులకున్ను పెదవీరమల్లరాజు చినవీరమల్లరాజు కున్ను
కలిగివున్న పగలు తీర్చుకోగలందులకై గంగరాజుతో కొంత సైన్య
ములు కూర్చి అంపించినంతలు ఆ గంగరాజు మండవ కోటకుపోయి
75| యుద్ధము చేసి అప్పుడు ఆస్థళము మీద ప్రభుత్వము చేస్తూ
వున్న మండవతాంత అనే రాజును పట్టితీసుక వచ్చి లింగాలకోట
లో చెరను వుంచినాడు.

ఆ గంగరాజు మండవకోట యుద్ధములో గాయము
లు పడి వచ్చి వున్నందున తిరుగ లింగాలకోటకు వచ్చిన పిమ్మట
గాయములు నెట్టెని స్వర్గస్థుడాయెను. ఆ గంగరాజు యొక్క ప్ర
తిమెగాను శిలతో యైన గుఱ్ఱం స్వారీగా చేతులో ఖడ్గమున్ను చెక్కించి
మల్లెంకొండ బోల్లు వున్నతమైన స్థళమందు ఆ ప్రతిమ వుంచి
మల్లెంకొండ రాయడని ప్రజలు పూజలు చేసేది కలదు.

ఈ పుప సమస్తళాల యందలి ప్రజలే కాకుండా పరా
యిదేశస్థులున్ను కొందరు మైసూరు-ఖడీ వున్నవాండ్లు మల్లెంకొండ
రాయుణ్ణి అభిషేకం చేసి పూజాపునస్కారములున్ను పొంగళ్లు
నైవేద్యం పెట్టి, వేలు లు నరికి వృశవన ముద్దెళ్లు పంబజోళ్ల
జమిడికెలు వీరతాళ్లు యివిగాక తాళమేళాలతో వాద్య
ములతో కూడా సంభ్రమముగా చేసి బ్రాహ్మణ సంతర్పణ చేసేది
కలదు. ఇదిగాక కొత్తూరు పాళెం సగిలి ఆవాంతరం పాయ
కట్ల యొక్క గ్రామములో నున్ను పుట్టుగ్రామములో నున్ను

కొన్నిగ్రామాలలో రాతిపైన మల్లెంకొండరాయుని విగ్రహము చెక్కించి పూజలు పొంగళ్లు యేటా పెట్టేది కలదు. కొన్నిగ్రామములలో మాన్యములున్నవదు స్తూవుండెను.

76 శివమహాదేవరాజు కొన్నిదినములు వింగాలకోటలో ప్రభుత్వము చేస్తూవుండి స్వర్గస్థుడాయెను. ఆతనికి సంతానం లేదుగనుక మరికొన్నిదినములకు ఆవింగాలకోట పాడుపడెను. పూర్వమందు కోటసింహద్వారమునకు కంచుబారతలుపులు వుండేవన్న కోటపాడు అయినపిమ్మట ఆబారతలుపులు తీసి కోటకు వుత్తరంవైపున వక బావిలో వేసినారని స్థలజ్ఞులు కొందరు వాడుతూవున్నారు.

ఆభావియిప్పుడు బాత్తిగా పూడిపోయి వున్న అవితవించి శోధశాయుడానుకు నూరురూపాయలుపట్టుతూవున్నది. ఈ కైఫియత్తు తాలూకు మజుకూరులో వైరాబళంపాయకట్టు మువజే యెప్పిరాళ్ళకైఫియత్తులో దాఖలు వున్నది.

పొత్తపి దేశాధిపతులైన మల్లసోమేశ్వరదేవరాజులను నల్లసిద్ధదేవచోళమహారాజులవారు ఆక్రమించి శివస్వాధీనము చేసుకున్నతరువాత నను కాశ్యప గోత్ర సూర్యవంశోద్భవుండైన కావేరీతీర మందలివరయూరిపురవరాధీశ్వరుండైన శ్రీమన్నమహామండలేశ్వర గండగోపాల తిరుకాళత్తదేవ

చోళ మహారాజులు నెల్లూరి పట్టణమందు సింహాసనాశీనుడై. రాజ్యపరిపాలన చేస్తూవుండెను. ఇందుకు దాఖలా తాలూకా మజుకూరు కొత్తూరి పాయకట్టులో వైజే పట్టుపురాని గ్రామా నుకు వుత్తరభాగమందు పినాకినీ నదీతీరమందున పాండుదేవా లయం పట్టున వుండే శిలాశాసనం.

77 శకవరుషంబులు ౧౧౩౮ స్వస్తి శ్రీ బరణాసరోరుహా విహిత విలోచన త్రిలోచన ప్రముఖా ఖిళ పృథివీశ్వర కారిత కావేరీతీర కరికాల కుల రత్నప్రదీపాంకిత క్షమూరాంకుశ కాశ్యపగోత్ర సూర్యవంశోద్భవ వరయూరిపుర వరాధీశ్వర అపహిత లక్ష్మీనివా స దాయాద్యమండలిక దిశాపట్ట పట్టు కీర్తినారాయణ వృషభయు కటుకటూర కాంచీపుర (త్రి) పుర మహేశ్వర పృథివీశ్వర శిరఃకం దుకక్రీడా వినోద శరణాగత వజ్రపంజర అయిన సింహానామా ది సమస్త ప్రశస్తి సహితం (శ్రీ) మన్మహామండలేశ్వర గండగో పాల తిరుకాళత్తి దేవ చోళమహారాజులు నెల్లూర సుఖసంక థాన రాజ్యము చేయుగాను పట్టుపురాని పరశురామేశ్వర దేవ రకు విభవ సంవత్సర చైత్ర శుద్ధ గురువార పుష్యనక్షత్ర(త్ర) శివ మంగ విశేష సంక్రాంతి కాల పర్వము నాడు యీ రామనాథ దేవర కు ధూపదీప నైవేద్యానకు అర్ధ్యలానకు దక్షిణ దేశాన బెళ్ళ యిట్లు తిరుకాళత్తిదేవ చోళమహారాజుల అస్థాని కులు కంద జియ్యలు బక్కజియ్యలు వారి సన్నిధిని ధారాపూర్వకం చేసిదేవ

రకు విడిచిన దీపారాధనకు మడితేట్రం యీప్రకారము వ్రాసి వు
న్నది. ఇదిగాక తాలూకు మజుమూరు సగిలపాయకేళ్లు బండు
పాయిగ్రామము పోశక వరుషంబులు ౧౧౪౨ సం॥ కాంచీపుర
వరాధీశ్వర గండరగండ సేనాని బోడపుర ద్రావిడుచి సెగళవా
తిమకాళ తిళక మహారాజులు కాంచీపురంబున రాజ్యము
చేయుచుండగా శ్రీమన్న మహామండలేశ్వర ప్రధాని కామరాజు
కామారుడు అరితూరి పురవరాధీశ్వరం శిశ్వరానాయం
డైన కత్తిమనాయకుండు అరులాళభల్లు బండమూరు గ్రామాలు
ఇదిగాక తాలూకు మజుకూరు కాత్యూరుపాయకేళ్లు
శ్రీరంగూరు గ్రామము పోశకవరుషంబులు ౧౧౫౩ పోవిళంబి
సంవత్సరమందు వ్రాసివున్నది. అందులక్షేఫయుతు యిందుకు
78 క్రింద వ్రాసిన శాసనమేబు జువ్వి.

స్వస్తి శ్రీమరగా సరోరుహా వికాంత విలోచన త్రిపో
వన ప్రముఖాబిళ పృథ్వీశ్వర కవిత కావేరీ తీర కళికాలకు
లరత్నప్రదీప అపరిమిత ప్రతాప సతత సౌమ్య భృత్యశ్రిత
లక్ష్మీశ్వర వరయూరి పురవరాధీశ్వర కాశ్యప గోత్ర పవిత్ర
కాంచి పుర త్రిపుర త్రినేత్ర అతివతుర కామిని జన జయంత
తురగ రేవంత వితరణాంధ్ర శూద్ర విత్ర విూడిత్య్య అయిన
సింహాసాహసోత్తుంగ పృథ్వీశ్వర శరత్కేందుశేఖ్ర క్రీడా
వినోద మండలిక దిశాపట్టు కౌర్తి నారాయణా నామాది సమస్త

ప్రశస్తిసహితం శ్రీమన్మహామండలేశ్వరం గండగోపాలతిరు
కాలతదేవచోళమహారాజులు సుఖసంకథావినోదంబున
రాజ్యంబు చేయుచుండగాను - శకవరుషంబులు ౧౧౪౩ అగు
నేటి హేవిళంబి సంవత్సర మాఘశుద్ధ ౧౧ సోమవారము
నాడు స్వస్తిసమస్తప్రశస్తిసహితం శ్రీమన్మహామండలేశ్వరం
ములుకంటికాడూ వద్దివంశావతారుండైన జగదొబ్బగండ
వీరనారాయణ కామయదేవమహారాజులకు నిజభృత్యుం
డైన నల్లసూరప్పనాయుడు పెన్నదక్షిణం వెంగూరమున మల్లి
నాధదేవరను ప్రతిష్ఠచేసి ఆదేవరకు అంగభోగములకు
79 ధూపదీపనైవేద్యంబులకు వృత్తి మేటిపరములను వెర్ర్య
క్రిందవరిమడి మల్లినాధదేవుని సన్నిధిని ధారాపూర్వ
కము చేసి యిచ్చినట్టుగా వ్రాసివున్నది. అక్షరాలు శిథిలము
యి పోయివున్నవి గనుక యిచ్చిన భూమి నిర్ణయం తెలియ
వేదవ.

ఇదిగాక యీ చోళరాయుల వంశీకుడైన భుజ
బలబిజ్జదేవచోళమహారాయులు కొన్ని దినములు రాజ్య
భారము చేసినట్టుగా తాలూకె ముజుకూరు సగిలిపాయ
కెట్టుతుడూరు అనే గ్రామము యీశ్వరుని పాండుదేవా
లయము వద్ద శిలాశాసనము దాఖలా వున్నది గాని శాస
నము యొక్క శక సం॥ము యొక్క వున్న స్థలము యొక్క అక్షరాలు

శిథిలమయి యున్నదిగనుక శకసంవత్సరనిర్ణయము తెలియలేదు. ఈ శాసనము దిగువ వ్రాసియున్నది. స్వస్తి చరణ సరోరుహ విహిత విలోచన త్రిలోచన ప్రముఖాఖిల పృథివీశ్వర కారిత కావేరీతీర కరికాళ కుల రత్న ప్రదీప అపరిమిత ప్రతాప సతత సౌమ్య ఖ్యాత్యర్జిత లక్ష్మీశ్వర యొరయూరి పురవరాధీశ్వర కాంచిపుర త్రినేత్ర కాశ్యప గోత్ర అతిచతుర కామినీ జన జయంత తురగరేవంత వితరణ విక్రమాదిత్య జగదాభ్యగండ గర్వితారాతి మేధర కులిశధర శరణాగత వజ్రపంజర దాయాద్య మండలికదిశాపట్ట కీర్తినారాయణ రాజనీతి పరాయణ అయిన సిద్ధి సాయా సాతుంగ యూకే ఉవ్రాలు కొంత శిథిలమైపోయియున్నది.

గంగ గోపాలశ్రీ సిద్ధనాథదేవర (శ్రీ) పాదపద్మారాధక నామాది సమస్త ప్రశస్తి సహితం (శ్రీ) మన్మహామండలేశ్వర భుజబల బిజ్జదేవ చోళ మహారాజులుగారు. శుగా గురువారము నాడు బిజావరము ధారాపూర్వకము యిస్తిమి యిచ్చి సర్వబాధాపరిహారముగాను సగిలి దేశము సమర్పిస్తిమి యీప్రకారము శాసనము వ్రాసియున్నది.

తా॥ త్రిభువన చక్రవర్తి చోళమండలమందలి పశ్చిమ రాజ్యమైన పాకనాడు పొత్తపినాడు సిద్ధవటుసీమలు యేలు

తలా వుండగా కాంచి దేశమందు ములుమల్లి దేవ అల్లుమల్లి దేవు అనే వారు ప్రభుత్వము చేస్తూ వున్నంతలు స్వస్తిశకం యూపడు ౧౧౫౫ అధిరజేంద్రచోళ మండలమందు పైన వ్రాసిన ములుమల్లదేవు అలుమల్లదేవుల జయించి కప్పంతీ సుకొని పశ్చిమ తుంగభద్రా నదికి వుత్తర దేశాధిపతి అయ్యి
31 తేంవారాతుంగ చోళ మహారాజును నరికి పూర్వమురిన్నాయే లుతూ వుండే ముద్ధురాంతయ పొత్తపి చోళరాజునున్న జయించి సంతోషముతో తన సిత్తపనాయకుని వేంనల్లూ డు అరువలవలారి అగ్గాభండారి శిత్తపునాయుని అన్న సమస్తసేనాధిపతి అయిన తంత్రపాల పెద్దినాయుండు తన్నుయేవే దారకున్ను తమకున్ను బాగయ్యేటట్టుగాను శిద్ధవటము వారి శిద్ధేశ్వరుని దేవాలయం పశ్చిమగోపురం చేయించెను.

ఇందుకు దాఖలా శిద్ధవటంకేసుబా కాలువారి శిద్ధేశ్వరుని పాడుదేవాలయ పశ్చిమ గోపురం రాతికి అరవగ్రంధాక్షరాలతో వుండే శాసనానుకు తెనుగుతో వ్రాసినాము. అరవశబ్దాలు.

స్వస్థిశ్రీ త్రిభువనచక్రవర్తి రాజేంద్రదె స్వస్తిశ్రీ శకరేయూండు ౧.౧౫౫ అదిరరాజేంద్రచోళమండలత్తిల్ మెరపాకనాటు పొత్తపినాటు పైయాండయూర శిద్ధవటంపైడ

యూంర కాంచిలమేవె తిరుగోపుర వాశల నెచితారగళ్ శ్రీమ
శుం వీర చుండవేశ్వరం కాంచిపుర తిర్ కప్పుం కొండుం అలువ
ల్లాదేవనెయుం జయుం పణ్ణిమెర్కె తుంగభద్రాఆళువెంశవ్
|ఆండువడక్కగదిక్కె కుపెతుంగ రాజేంద్రచోళవా యునే
౮౨ వల్ల్షెపాదాత్తకే అంజెల్ల ఆండు మధరాంతయు పాత్తప్పచోళ
గెళ్లాశిత్త ఆరెయూ మెయూదగళకే తమ్మకిత్తప్పనాయకర్నరు
ముయ్ట అరువల వరాలి అణ్ణాబండారి శిత్తప్పనాయుర్కమ
రువుయ్యన్ ఆనపముస్తసేనాధిపతి యూనతంద్రపాలపెత్తి
నాయుర్కతంనె ఆండనాయునక్కెం తంగళకేం నంనాగదె
తిరుగోపుర వాశల్ నెవితానే.-

ఈ ప్రకారము అరవ అక్షరాలతో వ్రాసి వున్నది.
ఇదిగాక యీ గోపురంపైన నెపాళకన్నడ అక్షరాలతో
శిథిలమై శాసనం వున్నది.

తు|| (శ్రీ) మన్మహా మండలేశ్వర త్రైరాజ్య మల్లభుజ
బలవీర నారాయణ రాయదేవ మహారాయులు కలుకుశపురమం
దు పృథివీ సామ్రాజ్యాధిపతులై వుండగాను తిక్కరస గంగదేవ
మహారాజులు రాజ్యపరిపాలన చేస్తూ వుండగా వారికి నిజ
భృత్యుండైన జిత్తి రామినాయకుండు జ్యోతి సిద్ధనాథు
ని గుడి గోపురము కట్టించి అగ్రహారము విడిచి శకవరుషం
బులు ౧౧౬౯ ప్లవంగ సంవత్సర పుష్య శు ౧౩ బుధవారమునాడు

శిలాశాసనము వ్రాయించి వేసినారు. తాలూకు ముచూకూరు
సిద్ధవటానుకు పశ్చిమం రెండు పరువుల దూరమున. పినాకినీనది తీ
రమున పెకాడే జ్యోతి అనే గ్రామానుకు దక్షిణభాగమందు జ్యోతి
83 సిద్ధనాధుని దేవాలయం.లో వుండే శాసనం.

స్వస్తిసమస్తప్రశస్తసహితం శ్రీమన్మహామండలేశ్వరం
త్రైలోక్యమల్ల భుజబల వీరనారాయణ అవృదుంబరాభ[illegible]
కెలుకఉప్పురవరాధీశ్వర అష్టమహాశిద్ధి శిద్ధదేవర దివ్యశ్రీపాద
పద్మారాధకులైన రాయదేవర మహారాజుల నిజభృత్యులైన
స్వస్తిసమస్తవాకె సంస్కృత్య విభువామరేంద్ర అభివూనశూద్ర
కవి బుధజనమిత్ర వసిష్ఠకులగోత్ర త్యాగసముద్ర ఆశ్రితజన
పారిజాత కామినిజనజయంత సన్నినాధ వరనరాధూర స్వామి
దోహారగండ గదియంకె భీమ కోదండపరశురాము రణరంగ
వైభవ కారుణ్యసాగర యుకొంగి వీర పాపజనదూర పైత్రినాయక
గోత్రపవిత్ర వజ్రభుజదండబలవెంతు గండరిపునాయకె శిరః
ఖండనదాయసంహార మండలిక జగదాళరాయ భూపాళ
దక్షిణ భుజదండ తరసుకెత్త్యరగండ జ్యోతినాధుని దివ్యశ్రీ
పాదపద్మారాధకులైన జంతిరామిరాయకుండు తన్నివినత
క్కర సగంగరస దేవ మహారాజులు పృథివీరాజ్యము చేయు
చున్ననాటి శకవరుషంబులు ౧౧౬౯ అగు ప్లవంగ సంవత్సరము
న పుష్యశు ౧౩ బుధవారమునాడు జ్యోతినాధుని గుడిగోపు

౮౪ గోపురము కట్టించి అగ్రహారము విడిచెను. వంగోల
మహాశ్రీశ్రీశ్రీ.

యీగంగరాజు యేలుబడిలోనే తాలూకేరూరుమూ
చపల్లిప్రాయంతేట్టుమౌజే తత్కాలువారి వెళ్లేముజరాకోడి
పల్లెలో విష్ణుదేవాలయంవద్ధ శిథిలమైనశాసనము శకవరు
షంబులు ౧౧౭౦ కీలకసం॥ ముందు స్వస్తిశ్రీమతు అప్పదుంబ
రాభరణ క్షేత్రపవిత్ర అష్టమహాశిద్ధి శిద్ధదేవర దివ్యశ్రీ
పాదపద్మారాధకులైన తక్కరసగంగయదేవమహారాజుల
నిజభృత్యుండైన స్వస్తిసమస్తలోకసంస్తుత్య విభవామహా
అఖిలమానశూద్రకే శ్రీపోర్ణశ్యగదేశమునికి జ్యోతినాథదే
వునికి మంత్రపుష్పంపెట్టే నిమిత్తం అప్పప్పనాయకుడు
తమమామ జంతిరామినాయనికి పుణ్యముగాను చేసుయి
చ్చినట్టుగా వ్రాసియున్నది.

త॥ గణపతిదేవమహారాజు సింహాసనారూఢుం
డై పృథివీసామ్రాజ్యము చేయుచూ వుండగాను వారి అగ్రసేనా
ధిపతి అయిన గండపెండేరపైన వ్రాసిన సంగయదేవమహా
రాజులు పృథివీ పాలన చేస్తూ వున్నపుడు యితనితోడపుట్టువ
కామమారుడు ఇంనగదేవ మహారాజు రాజ్యభారము చేస్తూ
౮౫ వుండగా దుర్వార తాలూకు మౌజే మైతకేరూరు అనే
గ్రామము గంగరాజులుగారి పట్టణము 68 వృత్తులు

బ్రాహ్మలుకు సోత్రియంవుగా ధారపోశి యిచ్చిన శకవరుషం
బులు ౹ సాయుంచంద్రకరిశశాంక కలితే ౧౧౬౧ సిద్ధార్థిసంవ
త్సర పుష్యశుద్ధ ౧౧ మకరసంక్రాంతి పుణ్యకాలమందు ధారపో
సి సదరి మైతకూరి గ్రామములో నడిబి శిలాశాసనం ప్రతిష్టా
పితంచేసి వున్నది.

ఇందుక్కదిగువ పైన వుండేశ్లోకములున్ను వున్నవి.
శ్రీ శకవరుషంబులు ౧౧౬౩ అగునేటి దుర్మతిసంవత్సరమందు
శ్రీమన్మహామండలేశ్వర కాంచీపురవరాధీశ్వరుండైన భారద్వా
జగోత్రకదంబ రాయభీమయదేవ మహారాజుల కుమారుడు
బ్రహ్మరాక్షస సిద్దయదేవమహారాజు చతురంగబలసమేతుండై
సిద్ధవటానకు తూర్పు రెండు ఆమడదూరమున వున్న సోమశిల
పట్టణంవద్ద వచ్చి దిగి వుండగా పైన ప్రాశి గంగదేవమహారాజుల
మేనల్లుడైన శ్రీమన్మహామండలేశ్వర మురారి నారాయణాబల
మత్తగండగండపెండేర జంనుగదేవ మహారాజు చతురంగ
86 సాధనసన్నద్ధుండై యుద్ధులు పోయినంతలు వుభయులకు సో
మశిలవద్ద యుద్ధమై బ్రహ్మరాక్షస సిద్దయదేవమహారాజు
వైకుంఠప్రాప్తుడాయెను.

కనుక యీసంవత్సరమాఘశుద్ధ ౧౧ నాడు జంనుగ
దేవమహారాజు దువ్వూరుతాలూకు మైజేఠన్నయూరి బెఖరాకు
గ్రామనేత్తమందు జయశిలాశాసనము వేశినాడు.

ఆశాసనము హొంబ్రహ్మరాక్షస సిద్ధయదేవ మహారాజులకు పుణ్య
ముగాను అన్నయారుగ్రామాన భోమయ లింగముల ప్రతిష్ఠచేసి
ఆదేవర అంగరంగ భోగానుకు వృత్తియిచ్చినట్లుగా వ్రాసివున్నది.

తే|| మళ్లీశివము నెల్లూరిరాజులు యేలుబడి హోకివెళ్లుతూ
వుండగా వారి మహాప్రధానుడైన చేవపరాజు పెరుమాళ్ల
రాజున్ను పొత్తయచ్చను పెరియ పిళ్లనాయడున్ను కార్యదర్శు
లై వుండిరి. ఇందుకు దాఖలా తాలూకు ముఖకూరు హాలి
బళంపాయకట్టు వెలిశే జువ్వలపల్లెగ్రామానుకు దక్షిణా
పినాకినీనది తీరమందు పాడుదేవాలయం వల్లునశిథిల
మై వుండే శిలాశాసనము యొక్క సారాంశము.

ప్రథమం భాగం కొంత్తరాయి పగిలిపోయివున్నది
7 గనుక సింహాసనాధిపతులైన వారి పేరు తెలియలేదు. శకవరు
షంబులు ౧౧౮౨ అగునేటి క్రోధన సంవత్సర మాఘశుద్ధ ౧౫
గురువారము నాడు పైనచెప్పిన మహాప్రధానులు తమ్మెవా
మేనగురు రాజులకు నున్ను ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధియున్ను
రాజ్యాభివృద్ధియుంగాను శ్రీపర్వత దక్షిణాదిశాధీశ్వరు
డైన దరిశనముక్తి జ్యోతిసిద్ధనాధుని సమీపమున జువ్వలంక
శ్రీమత్సురేశ్వర దేవరసత్రమునకు వుప్పునకు జువ్వలపల్లె
స్థళమున సుంకమునందు నెలకు నెలకు మూడు 3 వుపం
బెరికలు ధారాపూర్వకము ఇచ్చియుది పోతలింగడు నడపం

గలవాడని వ్రాసివున్నది. తం స్వస్తిశ్రీ నిజనామాంకవరాలితా
ప్రశస్తిసహితం శ్రీమన్మహామండలేశ్వర గండపెండార
మురారి నారాయణ బ్రహ్మరాక్షస జంనయదేవమహా
రాజు పానగల్లుపట్నానకు పృగినాడు వెలుపకవి మురికినా
డు భూరజది విఖ్యాతమైన సమస్తదేశములున్న పృథివీరా
జ్యము చేసి యేలు భూమండలాన శ్రీమన్మహాప్రధాని
సమస్త రని యోగాధిపతి సంపన్న పెరువరాళదేవ్రండు
రాజ్యపాలన చేసుచున్నంట స్వస్తిశ్రీ జయాభ్యుదయశక
88 వరుషంబులు ౧౧౨౮ అగునేటి అక్షయసంవత్సర జ్యేష్ఠశు౧
ఆదివారం జంనయదేవమహారాజు పంపాన ఆదిరాజునకు
పుణ్యంగాను శ్రీలంకదేవ లంకమల్లేశ్వర దేవరు అంగరంగ
భోగ నైవేద్యకాల్యానకు వృత్తానకు

సదరు లంకదేవరి పురము వృత్తానుకున్న వెంగయా
రు అనా వృత్తి ఆచంద్రార్క స్థాయిగాను ఆదింగానుకు ధారాపూర్వ
కముగాను ఇచ్చెను. ఇందుకు దాఖలా యేమంటే తా॥ ముజు
కూరు అమంగాంపాయకట్టు పేట కేవిర పల్లికున్నైఋతి భా
గము అరపరువుదూర వీరుని లంకమలకు తూర్పు రంగం
పల్లె అనే చేలాకుగ్రామమునెత్తమందు పాడుబావి వద్ద
శిలాశాసనము వున్నది.

ఈగ్రామానుకున్నైఋతి భాగము నాల్లపరు...

దూరమున వీరపల్లె పొలిమేరలోని లంకమలలో కొండపె
టున మల్లలంకేశ్వరుని కొద్దిపాటి దేవాలయము వున్నది. యీం
దుకు వుత్తరం దేవుని కుండం సర్వదా వుదకం ప్రవహిస్తూ
వుండేది కలదు.

యిందుకు పడమర ఆరపరువు దూరమున విభీ
షణుని గుండంలో సర్వదా నీరు ప్రవహించేది కలదు.
వీటి కైఫియతు సదరు వీరపల్లె కైఫియ్యతులో వ్రాసి
వున్నది.

పూర్వం అహోబిలం పాయకట్టు ప్రభువుల వీడు [illegible] గ్రా
మమందు వడ్డె ప్రభువుల బ్రతెన్నారెడ్డి వారి వంశీకులు
వడ్డెరాజులు యీ గ్రామానకు దక్షిణాన ఆరుపరువుల
దూరమున తాలూకేలు మజ్కూరు సగిలి పాయకట్టు వారి
బెళ్లె వేపిడే మూడుపూరు గ్రామానకు వాయువ్య భాగమందు
పూర్వమందు వడ్డెరాయుల మేనుగలు కట్టి వుండేవి.

యీ ప్రకారం వడ్డెరాజులు కొంత దినములు యేలు
తూ వున్నంతలు అనుము కొండ దేశమందలి వోరుగంటి
పట్టణమందు వజ్రసింహాసనాసీనుండైన ప్రతాపరుద్ర
దేవమహారాజు పృధివీ రాజ్యము చేయుచున్న యాదేశ
మునాక్రమించి సదరు వ్రాసిన వడ్డె ప్రభువులతో యుద్ధం
చేసి వారిని కురాజయమును పొందించి తాను విజయ

లక్ష్మిని పొందిన పిమ్మట ప్రతాపరుద్రుని భృత్యుండైన గండపెం
డేర త్రిపురాంతకదేవుండు ప్రభుత్వము చేస్తూవుండి మహైశ్వర్య
భూతానికి దివ్యతేజోమయ దివ్యపరంజ్యోతి అధికమయిన ముక్తిప్రదా
యకదర్శన ముక్తి (శ్రీ) మంతు సమస్తతీర్థపావితుండైన (శ్రీ) సిద్ధ
౧౬ నాధదేవుని దివ్య(శ్రీ)పాదపద్మంబులకు సాష్టాంగ నమస్కారము
చేసి తమకు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధియుగావలయు
నని చతుశ్శీమాల ప్రసాదపురం గ్రామం సహిరణ్యోదక
దాన ధారాపూర్వకముగాను యిచ్చినారు.

ఇందుకు దాఖలా తాలూకు ముఖకూరు సగిరిపా
యకట్టున మౌజే అట్లూరు గ్రామానకు దక్షిణ భాగమందు
ముఖరాపాంత అట్లూరికి వుత్తరభాగమందు యీశ్వరుని పొడ
దేవాలయం వద్ద శిలాశాసనము వున్నది. అందులసారాం
శము.

స్వస్తి (శ్రీ) శకవరుషంబులు ౧౧౯౦ విభవసంవత్సర ఫా
ల్గుణ శు ౧౫ గు॥ స్వస్తి సమధిగత పంచమహాశబ్ద మహా
మండలేశ్వర విమల కీర్త్యేశ్వర అనుమకొండపురవరాధీ
శ్వర వృషభామహేశ్వర మూరురాయ జగద్దళ ప్రతిపక్షరాయ
వంశనిర్మూల రాయస్థాపనాచార్య మేరుమండలిక దేశియ
బలమెత్తు గండ కదన ప్రచండ చళ్ళరాయ ధీస్తాపన త్రైకి
ఘనతర కీర్తి నారాయణ ఆశ్రిత కల్పవృక్ష అతివిషరాయ

శిక్షా దక్ష శ్రీ స్వయంభునాథ దేవ దివ్య శ్రీ పాద పద్మారాధక
91 ప్రసాద నామాది సమస్త ప్రశస్తి సహితంబైన
శ్రీ మతు కాకతియ్య రుద్రదేవ మహారాజులు అనుమకొండ
దేశమందలి ఓరుగంటి పట్టణమందు సుఖసంకథా వినో
దంబున పృథివీరాజ్యము చేయుగాను శ్రీమన్మహారాజుల
భృత్యుండు స్వస్తి అనేక నామావళీ విరాజమాన మహోన్నత
ఆ మహాదండ ప్రథమ శిఖావంత పరబల కృతాంత
ప్రకారాంతర వీరావతార దామెయ దర సైన్య దశపాల మం
డలిక బ్రహ్మరాక్షస శిల వెంత్తు గండ మూరురాయ జగద్దళ
గండ పెండెర త్రిపురారి దేవుండు ఆప్పన్న మనాటి దివసం
రథోత్సవమున స్వస్తి శ్రీ పర్వత దక్షిణ ద్వార స్ఫురదుదయ
గిరిశిఖర పై శాఖమాస మహోత్సవ పూర్వభూత అతి దివ్య తేజో
మయ దివ్యపరంజ్యోతి అదికేన్న మాత్ర అధిక ముక్తి ప్రదా
యక దరిశన ముక్తి శ్రీ మతు సమస్త తీర్థ పరిపాలితుం
డైన శ్రీ శర్మనాథ దేవుని దివ్య శ్రీ పాద పద్మములకు ~~కున~~
కు సాష్టాంగ నమస్కారము చేసి తమకు ఆయురారోగ్య
ఐశ్వర్యాభివృద్ధి విజయాభివృద్ధి గావలయు నని
92 సగిల భూమి చతుస్సీమాను ప్రసాద పురంగ్రామం సహిరణ్యో
దక దానధారా పూర్వకంగాను సమర్పితం. అని యీ ప్రకా
రము వ్రాసి వున్నది.

ఈ కైఫీయతు మవ్వజే మంజుకూరు కైఫీయతు దాఖలు
యీ ప్రతాప రుద్ర దేవ మహారాజుల ప్రభుత్వములోను
(శ్రీ) వ్యాఘ్రారాక్షస జన్నయ దేవ మహారాజులుగారు యీదేశం
పరిపాలన చేస్తూ వుండి లంకలపూరు అనే గ్రామములంక
మల్లేశ్వరిగోకి కైవేద్యనందా దీపములనకు ధారా పూర్వక
ముగాను యిచ్చిన శకవరుషంబులు ౧౧[illegible]నె దగు ప్రమో
దూత సంవత్సర జ్యేష్ఠ బహుళ సోమవారం.

ఇందుకు దాఖలా తాలూకు మంజుకూరు అహా
శాంపాయుకట్టులో మవ్వజే వీరపల్లె గ్రామానుకు యీశాన్య
13 భాగమందు వీరపల్లె పొలిమేర బద్దిపోలు తాలూకే
మవ్వజే వసంపులలో వెల్లేము జరా వేయిరాఖతం ధాపురం పో
లంపాదుకే రగాల జాడి మాన్యములో వున్న పాళె కన్నడ అ
క్షరాలతో శిలాశాసనం వున్నది. యీ మవ్వజే మంజుకూరు
కైఫీయత్తులో దాఖలా వున్నది.

యీ ప్రతాప రుద్ర దేవ మహారాజులు పృధివీరాజ్యం
యేలుచుండగానే (శ్రీ) మతుగండ పెండేర అంబదేవ మహారా
జులు యీదేశం యేలుచూవుండగాను వారి వద్ద (శ్రీ) మన్మ
హాప్రధాని గొత్త్రెరయ్య గంగదేవయ్యం గారు కార్యదక్షులైవుం
డగా తాలూకు మజుకూరు కైంఖుళం పాయుకట్టులో
మవ్వజే రావులకొలని గ్రామస్థులకున్ను మవ్వజే బాడ్డం

చెరువుగ్రామం వారికిన్ని పాలివేంకటిపాడు పల్లెపాండుగా
గంగదేవయ్యంగారు వుభయగ్రామముల వారికిన్ని పొలిమేర
94 నిర్ణయం చేశిన శకం ౧౧౧౧ అగునేటి విక్రుతి సంవత్సర భాద్ర
పద శుద్ధ ౨ గురువారాన యీప్రకారము వోబళము
పాయకట్టున వోబళం బొడ్డువర్ల బ్రాహ్మణపల్లె యీమూ
డు గ్రామముల ముగ్గురను వరువు తెత్తవొతట్టు శిలా
శాసనము వున్నది. యిందుకు సాక్షియత్తు కసుబే వోబళం
వో చెన్నరాయల కొల్లను దాఖలు వున్నది.

యీప్రతాపరుద్రరాజుగారి ప్రభుత్వములో

౧ శిద్ధవటానకు పశ్చిమదిగ్భాగమైన కొన్ని దేశములు బ్రహ్మ
రాక్షస గంగరాజు తిరుపతిదేవమహారాజులుగారు పామూరి
పట్టణమందు రాజధాని చేసుక వుండి రాజ్యపరిపాలన
చేస్తూవుండిరి. ఇందుకు దాఖలా యేమంటే తాలూకు మ
జుకూరు మాంతపల్లి పాయకట్టు మవ్వజేకడయపపవె
గ్రామానికి దక్షిణభాగమందు పొలంలో వుండే శాసన
సారాంశము.

స్వస్తి శ్రీ శకవరుషంబులు ౧౨౨౭ అగునేటి క్రోధి
సంవత్సర మాఘశు ౧లు శ్రీమన్మహామండలేశ్వర బ్రహ్మ
రాక్షస గంగరాజు తిరుపతిదేవమహారాజులు పామూరి
పట్టణము రాజధాని చేసుక సుఖసంకథావినోదంబున

15 పృథివీరాజ్యము సేయుచుండిన తమకు ఆయురారోగ్యఐ
శ్వర్యాభివృద్ధిగాను స్వస్తి శ్రీ స్వేతవన్నమల్లికార్జున
దివ్య శ్రీ పాదపద్మారాధకులైన స్వస్తి శ్రీ

యిక్కడ రాయి పేలిపోయివున్నది. యీ కయిఫీయత్తు
వరాటుపల్లె హోదా ఖిలా వున్నది.

1 సిద్ధవటానకు తూర్పుభాగమున సగిలి మొదలయిన
దేశములు బ్రు వ్యాఘ్రరాక్షస గండపెండెర అంబయదేవ మహారా
జులుగారి కొమరుడు త్రిపురాంతకదేవుండు ప్రభుత్వము
చేస్తూవుండెను. ఇందుకు దాఖిలా సగిలి పాయకట్టున
వెల్లెముప్పుజే వరికుంటు అనే గ్రామాన నీలకంఠేశ్వరుని దేవా
లయమువద్ద శిలాశాసనము యొక్క సారాంశము.

స్వస్తి శ్రీ శకవరుషంబులు ౧౧౨౨ రౌద్రి సంవత్స
ర చైత్ర శుద్ధ 2 సో॥ వాడు స్వస్తి శ్రీ మన్మహామండలేశ్వర
మండలిక బ్రు వ్యాఘ్రరాక్షస గండపెండెర అంబదేవ మహా
రాజుల కొడుకు త్రిపురాంతకదేవుండు స్వస్తి శ్రీ పర్వత దక్షిణ
ద్వార సమస్త తీర్థ పరిపాలితుండైన శ్రీ సిద్ధనాథ దేవర
అంగభోగానకు సగిలి భూమిలోని వరికుంటు అనేటి
16 వూరు చతుస్సీమాను పాదసుంకరా సర్వాయుష సహితం
సర్వమాన్యముగాను ధారాపూర్వకంచేసి యిచ్చెను.
ఇదిగాక నంబులకున్ను కొన్ని వృత్తులు యిచ్చినారు.

సదరంక్షైషే యితు వెంజే ముజుకూరివారి దాఖలు వున్నది.

ఇదిగాక యీంతరువాతను ప్రతాపరుద్రమహారాజులగారి ప్రభుత్వములోనే శ్రీ మన్మహాప్రధాని కద్దికాల నాయకుడైన జూళ్లయలంకెంగారు సగిలభూమి వుటికినాటి భూమి ప్రభుత్వము చేస్తూవుండగా ఆయన తమ్ముడు రుద్రయలంకెంగారు వుటికి నాటివాని కేడపనుండి సోమగ్రహణకాలమందు తీర్థమాడి సగిలి భూమివాని చండుపాయి వతుశివమోని సకలాయము సహితముగా శ్రీ సిద్ధనాథ దేవునికి మధ్యాహ్న అవసరానకు సర్వమాన్యంగాను యిచ్చినారు.

ఇందుకు దాఖలా సగిలిహాయికల్లు మేఖై బెండ హాయిగ్రామమునకు వుత్తరము మంజరాబెట్టరాకు ప్రాంతమాత నములనెత్తం భూమి బావి వద్ద వుండే శిలాశాసనం యియుక్క

87 సారాంశము. స్వస్తి శ్రీ శకవరుషంబులు ౧౨౪౧ అగునేటి సిద్ధా
ర్థి సంవత్సర శ్రావణ శు ౧౧ బు నాండు స్వస్తి శ్రీ పర్వత దక్షిణా
ద్వార సమతీర్థం పరిపాలితుండైన శ్రీసిద్ధనాథదేవునికి శ్రీమ
న్మహామండలేశ్వర కాకతియ్యరుద్రదేవ మహారాజులగారు
సుఖసంకథావినోదంబునను పృథ్వీరాజ్యము చేయుచుం
డగాను స్వస్తి శ్రీ మన్మహాప్రధాని కద్దికాల నాయకుడైన జూ
ళ్లయలంకెంగారు ముత్తదిభూమి సగిలిభూమి ముత్తకి నాటి
భూమియందు రాజ్యము చేయుచునుండి వారి తమ్ముడు

రుద్రయ్యయులంకం గారు ముత్తనాటి వారి వద్ద నుండి సా
మిగ్రహణ కాలమునందు తీర్థమాడి సకలభూమివారి చం
డువాయి చతుస్సీమయందు నూరారు శ్రోత్రియము పన్నులు
కాని కెలుసకేలాయము సహితముగాను శ్రీ సిద్ధసాధ దేవునికి
మధ్యాహ్నము అవసరానుకేం ఆచంద్రార్కస్థాయిగాను మహా
రాజులకు పుణ్యముగాను సర్వమాన్యముగాను ధారాపూ
ర్వకము చేసియిస్తిమి.

యీరాజుల రాజరికములో దేవునికి సమస్త మహో
త్సవములున్ను జరుగుతూ వుండేది. శా॥ శ్రీ విద్యారణ్యులు తుంగ
భద్రా తీరమందలి పంపాక్షేత్రమునకు దక్షిణ భాగమందు
శ్రీ విరూపాక్ష దేవస్థానానుకు సామీప్యమందు, విద్యానగర
98 మనేపట్టణ నిర్మాణము చేసి శాలివాహనశక వరుషంబులు
౧౨౫౮ ధాతు సంవత్సర ఆ విద్యానగర పట్టణంబున విద్యారణ్యు
లు కొన్ని సంవత్సరములు ప్రభుత్వము చేసి వీరశ్రీ బుక్కరా
యులు అనే వానికి విద్యానగరం మందు పట్టాభిషేకము
చేసిరిగనుక ఆ బుక్కరాయులు విద్యానగరమందు రత్నసిం
హాసనారూఢుండై కొంతరాజ్యము స్వాధీనము చేసుకొని
యేలుతూ వుండగా తాలూకె మజకూరు హొళలంపా
యనకెట్టు కసుబాకు పూర్వభాగమందు వుత్తరదక్షిణం
గా వుండేయటువంటి ప్రకృతమందు మల్లెంకొండ అనేపే

రు చేతిగిన పర్వతమందు సోమశిలగండ్ల పినాకిని నదికి వుత్త
ర భాగమందు ఆముడ దూరమున పర్వతముపైన వున్నతమై
న స్థలమందు చుట్టు యేనెలున్న మధ్య భాగముకు పైన వదరం
కతిగిన విస్తీర్ణమైన స్థలమున్నది. అక్కడ వక వంక
సర్వకాలము ందు ప్రవాహస్తూ వుంటున్నది. ఆలాగంటె స్థ
లమందు వృదయగిరి తట్టునుంచి సోమదేవరాయులు అనే
రాజు వక దుర్గము కట్టించి తగిన సైన్యముతో వుండి ఆసా
మిప్యమందలి కొత్తరాజ్యము యేలుతూ వుండెనని ప్రజలు వా
డుకుంటున్నారు.

కాని శిలాశాసనము వల్ల దాఖలా అగపడలేదు.

౧౧ అయినాగాని వక దృష్టాంత్రము కలదు. ఏమంటే ఆరాజు మల్లెం
కొండ దుర్గములో ప్రవేశించి వుండి ప్రతిదినమున్ను పుష్కంతొ
లమందు అందలము యెక్కి వక అడపం తెచ్చేవాడున్ను మరి
యిద్దరు బంట్రోతులున్ను వెంట తోసుకొని కొండ మీది మా
ర్గాననే సోమశిలగండి వద్దకి పోయి పినాకిని నదిలో స్నాన
ము చేసి తిరుగ దుర్గానకు ప్రవేసిస్తూ వుండేవాడు.

ఆ దుర్గము కట్టిన స్థలము అరణ్య ప్రదేశముగనుక
దుర్గం కట్టకతె తత్పూర్వమున కిరాతకులు అనే సామాన్యజను
లు వుండి మార్గస్థులు మొదలైన బహుజనులకు వుపద్రవం
చేసి జీవిస్తూ వుండేవారు.

ఆస్థళమందు సోమదేవరాయలు దుర్గము కట్టిన పిమ్మటను
ఆ పర్వతమందు యెక్కడను వున్న కిరాతులు వుండేటందుకు
యిరవు లేక పోయినందున కిరాతకులలో బోయి బన్నప్పనాయ
డనేవాడు ద్రోహాందలంచి రాజును చంపవలెనని యూభైమందిని
కూర్చుకొని రాజు స్నానము చేసేటందుకు పొయ్యేటప్పుడు
అజాగ్రత్తగా పోతున్నాడు గనుక ఆ సమయమందు రాజు
మీదను తెగవచ్చునని సోమశిలగండి వద్ద వకనాడు రాత్రి వచ్చి
కాచి వుండెను.

మరుదివసమందు యెప్పటివలెను సోమదేవరాజు నది
స్నానముకు వచ్చి స్నానానంతరమందు గండికి వుత్తరభాగమం
దు వక బండపైన రుద్రపాదములు వుండేటివి పూజచేస్తూ
౧౦వుండగా బోయి బన్నప్పనాయుడు తనతో వున్న యాభైమం
దితోను వున్న వచ్చి రాజును ముట్టుకొన్నంతట రాజు అంద
లము యెక్కి తనతో నున్న యిద్దరు ముగ్గురు మనుష్యుల
అడపగాడు సహా కొండపై మార్గాననే దుర్గానకు వస్తూవుండ
గా బన్నప్పనాయుడు వచ్చి తారసపడినందున వుభయపక్షము
లవారు ఆ స్థళమందు యెదిరించి కత్తులు వేసి పోట్లాడిరి గనుక
ఆ స్థళంపేరు యిప్పటికి తదారభ్య కయ్యాలవెడ్డ అని జనులు సా
ధారణముగా వాడుకుంటున్నారు.

అక్కడినుంచి వుత్తరముగా మరికొంత దూరము

రాజుతో నున్న అడపగాడిని బోయ చన్నప్పనాయుడు చంపి
నాడు గనుక ఆ స్థలంపేరు అడపగాని గుట్ట అని తదారభ్య
యిదివరకు జనులు వాడుకుంటున్నారు. మరికొంతదూరము
రాజు వృత్తరముగా పోయిన తరువాత రాజు అందలము దిగి
ఆ అందలము వక జరిలో వేసి ముందుగ నడిచి పోయె గనుక
ఆ అందలము వేసిన స్థళము పేరు తదారభ్య యింతవరకున్ను
అందలాల మెట్ట అని జనులు వాడుకొంటూవున్నారు.

01 రాజు అంతలు వక బోలుపై నెక్కినాడు గనుక
అది రాజు యెక్కిన కట్టువ అని తదారభ్య యిదువరకు జను
లు వాడుకుంటున్నారు. అంతలు చన్నప్పనాయుడు మందితో
వచ్చి తారకళ్ళినందున ఆ స్థళము వదలి మార్గము తప్పి దుర్గా
నికు పొయ్యే మార్గమేనని మరి యొక బోలుపైన యెక్కినాడు
గనుక తదారభ్య యీవరకు ఆ బోలు పేరు సోమరాజు
కొప్పు అని జనులు వాడుకుంటున్నారు.

౬ అంతలు ఆ బోలు మీదనే సోమరాజును చన్నప్ప
నాయుడు కొట్టివేసినాడు. అంతలు సోమరాజు వారి దుర్గ
ముఖ్యసింహద్వారమందు కావలి వుండే తిరుమలయ్య
అనేవాడు యీ జద్దు విని తన మందితో వస్తూవుండగా
చన్నప్పనాయుడు సోమరాజు కొప్పకు వృత్తరముగా తిరు
మలయ్యకు యెదురుగా పోయి అతడిని అక్కడ కొట్టివేసినాడు.

గనుక తదారభ్యమూ వరకున్ను ఆ స్థలము పేరు తిరుమల
య్య కొప్పు అని జనులు వాడుకుంటూ వున్నారు. అంతట సాహిబు
102 రాజు సమాప్తి అయిన వర్తమానం నగళ్లలో తెలిసినందున
రామా భార్యలు రామక్కమ్మ పెదగంగమ్మ చినగంగమ్మ అనే
వారు ముగ్గురున్ను సంతానహీనులయినందున దేహత్యాగ
ములు చేయ నిశ్చయించి నగళ్లు విడిచి దుర్గము బయలు వెళ్లి
దుర్గానకు యీశాన్య భాగమందు ఒక ఝరిలో రామక్కమ్మ
అనే ఆమె దుమికి దేహత్యాగము చేసినది. గనుక తదారభ్య
యిదివరకున్ను అది రామ ఝరి అని జనులు వాడుకుంటున్నారు.
దుర్గానకు ఆగ్నేయ భాగమందు ఒక ఝరిన పెదగం
గమ్మ అనే ఆమె దుమికినది వదిగనుక అది తదారభ్యమి
దు వరకున్ను పెదగంగ ఝరి అని జనులు వాడుకుంటు
న్నారు. దానికి దక్షిణం ఒక ఝరిలో చినగంగమ్మ దు
మికి చనిపోయినది గనుక అది చిన గంగ ఝరి అని తదారభ్య
యిదు వరకు జనులు వాడుకుంటూ వున్నారు.
తరువాత ఆ దుర్గం దినే దినే ఖిలమవుతూ వచ్చి
నది. ఆ స్థలమందు చన్నప్పనాయుడు మొదలయిన
కిరాతకులు కొందరు వుంటూ వుండిరి. ఆ చన్నప్ప
103 నాయని తోడ బుట్టిన పడుచుకు పాళెము మార్గ అనేది దాని
పెనిమిటి అయిన రామప్పనాయుడు పరవాణికేగతుడై

న తరువాత ఆయాకు ఖళ్ళమ్మ అనెది తనపేరవతపల్లెకట్టుకొని వుండవలెనని వన్నప్పనాయుడిని అడుగగా తాలూకాం ము ఖుతూరువారి చెల్లెమ్మపేరావుల గ్రామము యొక్క పొలిమేరవారనే అరణ్యం అగుపడ్డగా ఆమె ఆస్థళమందు పల్లెకట్టుకొని కుమారుడైన వెంకటప్పనాయుని కి ధారతనం నిశ్చయించి వుండెను. అందులకై షేప్యతువారి ఖళమువారిదాఖలా వున్నది.

పైనవ్రాసిన విద్యానగర సింహాసనాధీశ్వరులయిన వీర శ్రీ బుక్కరాయమహారాయుల యేలుబడి అయినతరువాతను ఆయన కుమారుడు హరిహర దేవమహారాయులు రాజ్యము యేలిరి తరువాత ఆయన కుమారుడు ప్రౌఢదేవమహారాయులు రాజ్యంయేలిరి.

ఇందుకుదాఖలా తాలూకం ముఖుతూరు ప్రాంతము వృశ్చికులగుంటుపల్లెపైకి వాంగలసాని గ్రామా
104 నికి పశ్చిమభాగమందు పినాకినితీరమందు పాడుదేవాలయము వద్ద ఆంజనేయవిగ్రహానకు తూర్పు వెనుక పార్శ్వమందు వున్నశాసనం.

శ్రీ శకాబ్దంబులు ౧౨౨౮ హే విళంబిసంవత్సరము ప్రౌఢదేవరాయమహారాయులు - అనివ్రాసివున్నది. యీ తరువాయను కొన్ని అక్షరములు శిధిలమైనందున తెలియలేదు.

తరువాత యీతని కుమారుడు విజయదేవరాయలు రాజ్య
భారము చేసిరి. ఈ విద్యానగరపు రాజుల యేలుబడి వార్ల
శ్రీ శిద్ధనాధ దేవునికి సమస్త మహోత్సవములు యధా
విధిగా జరుగుతూ వుండెను.

తరువాత యీతని కుమారుడు ముమ్మడి ప్రౌఢ
దేవరాయలు రాజ్యభారంచేసిరి. తరువాత యీతని కు
మారుడు మల్లిఖార్జున రాయలు కొన్ని దినములు రాజ్య
108 భారము చేసిరి. ముమ్మడి ప్రౌఢదేవరాయలు మల్లిఖా
ర్జున దేవమహారాయలవారి దినములలో పూర్వమందు
నెల్లూరిపట్టు కొచుండు రత్నసింహాసనాధీశ్వరుడైన భు
జబలవీర నల్లశిద్ధదేవ చోళమహారాజులుగారి వద్ద
సరదారుడై వున్న సమ్మెట కొండ్రాజుగారి వంశీకుడైన
సమ్మెట వెంకటరాజు అనే ఆయన ప్రబలుడై శిద్ధవటము
తాలూకు కొన్నిగ్రామములయొక్క ప్రభుత్వము
చేస్తూవుండెను.

మల్లిఖార్జున రాయలవారి యేలుబడి తరువాత
ను విజయనగర సింహాసనాధీశ్వరుండైన సాళువనృసింహ
దేవమహారాయలు పృధివీరాజ్యము చేయుచుండగా
నుపైన చెప్పిన సమ్మెట వెంకటరాజు కుమారుడు గురవ
రాజు అనే ఆయన తన బా శిద్ధవటానకు వాయువ్య

భాగమందు రెండు పరువుల దూరమున మామడుపల్లె అనే గ్రామానకు
106 దక్షిణభాగమందు గుండ్లకట్ట బండ్లమ్మ కొండ అనే రెండింటికి సా
మీప్యమందున పైన చెప్పిన వెల్లుగు గురవరాజు కోట నిర్మాణం
చేయించినాడు. ఇదిగాక యిక్కడికి ఆగ్నేయభాగమందు వక
గండి కలదు ఆగండి అనే పృథ్వియు పర్వతమధ్యమునుంచి పూర్వ
వాహిని అయి పినాకినినది ప్రవహిస్తున్నది. ఆగండి అంతమరాయ
గండి అని చెప్పుకుంటూ వున్నారు.

ఆగండి వద్ద వక కొండపైన తెట్టెలు పెట్టించి అక్కడ
వక కోట కట్టించి గురవరాజు కొంతసైన్యముతో పైన చెప్పిన మా
మడుపల్లె వద్ద కోట కట్టించి కొన్నిదినములు ప్రభుత్వము
చేస్తూవుండగాను పైన వ్రాసిన నరసింహరాయులు తరువాత
ఆయన కుమారుడైన కృష్ణదేవమహారాయులు విద్యానగర
సింహాసనాధీశ్వరుడై రాజ్యము యేలుతూ వున్నసమయమందు గుర
వరాజు యెక్క ప్రభుత్వాదారుణము కృష్ణదేవరాయలు వారు విని
107 సహింపక యీసుమా ఖానుడనే తురక సరదారుడుగా నిర్ణయిం
చి అతని వెంబడి కొంత సైన్యమున్ను యిచ్చి గురవరాజును తగిన
శిక్ష చేసి ఆదేశము స్వాధీనము చేసుకొనిరమ్మని ఆజ్ఞాపించిన యడల
ఆ సరదారుడు సైన్యసమేతముతో మామడుపల్లె వద్ద గురవ
రాజు వుండే కోటమీదను నాలుగుదిక్కులను ముట్టడి వేసి
అఘోరమయిన యుద్ధము చేసి కోట తన స్వాధీనము చేసుకొని

గురవరాజును పట్టి శిరశ్ఛేదనము చేయించి ఆ కోటను పడవేయిం
చి ఆ స్థలము మీద తన ధ్వజం వుంచి బందోబస్తు చేసి ఆ సరదారు
మళ్ళీ విజయనగరము ప్రవేశించి యీ వర్తమానం రాయు
లవారితో మనవి చేసెను. యీ గురవరాజు బాలాదినములు జీ
వించి వున్నందున యితనికి తరువాత గురవరాజని జనులు పాడుకుం
టున్నారు.

ఈ సంపెట గురవరాజుకు కుమారుడు సంపెట నలకంప
మరాజు యితనికి తమ్ముడైన సంగమరాజు అనేవాళ్ళు విజయ
నగరానకు పోయి రాయలవారిని పొడగని కొన్ని దినములు
కొలుచుకొని వుండినందున రాయలు వారు వాలా అనుగ్రహించి
108 శిద్ధవటం తాలూకు యితనికి స్వాధీనము చేసి సంవత్సరానకు
రాయలవారికి కప్పము యిచ్చి వారి ఆజ్ఞాసంవర్తియై నడు
చుకొనేటట్టు నిర్ణయించి పంపించిరి గనుక ఆ నలకంపమ
రాజు అను సంగమరాజు శిద్ధవటానకు వచ్చి కొన్ని దినము
లు రాజ్యభారము చేస్తూ రాయలవారి ఆజ్ఞానుసారంగా
నడుచుకుంటూ వుండెను.

తరువాత కృష్ణరాయలవారి ప్రభుత్వము పోగానే
యీ నలకంపమరాజు తమ్ముడైన సంగమరాజు ~~తమ్ముడు~~
అనే అతడు శ్రీమాన్ మహామండలేశ్వర గుమ్మడూరి ప్రోలజ
దేవరాజుకు వుమ్మళికెగాను మాకుపల్లె గ్రామము యిచ్చి

వుండగా ఆ అప్పుబళయ్య దేవ మహారాజు కడప తిరువెంగళ
నాథుని దేవదాసి తిరున కొండసానికి . . . మగాను ముత్యము
చేసుయిచ్చిన ఈప్రకారము యీ గ్రామము మజరా వుడ్యాయపల్లె
శిలా శాసనం వున్నది. శకం వేయి సంవత్సరము మాత్రము వున్నది.
యీ సంమెటుగురవరాజు కైఫీయ్యతు తాలూకు ముఖకూరుపా
యకట్టు కసబా మహాలుపల్లె కైఫీయ్యతు నాదాఖలా వున్నది.

109 ఈ శిద్ధవటంతాలూకు వుదయగిరి శీమెల్లగా
వుండేది. తరువాత యీ కృష్ణరాయుల వారి అన్న శ్రీమద్రా
జాధిరాజ పరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీర అచ్యుత దేవమ
హారాయులు విజయనగరమందు రత్నసింహాసనారూఢుం
డై పృథ్వీ సామ్రాజ్యము చేయుచుండగాను సంగరాజు పేన
తిరుమలయ్యరాజుగారికి శిద్ధవటంశీమ అధికారము యిచ్చి
వుండగాను వారి కార్యకర్తలయిన నయనారయ్య అనే అతడు
కరిగెరిగ్రామమందు ముక్తికోటేశ్వరునికి పూజానైవేద్యాదిపారాధ
నలుకుగాను ముత్యము చేసున్న యిరువై గుంటల మడిన్ని యిచ్చినా
ట్లు

యీ ప్రకారము తాలూకు ముఖకూరుపైకే పూలుగ్రామం
గుండ్లమడ అగ్రహారమందు ముక్తికోటేశ్వరదేవస్థానము వా
ధ్వజస్తంభము వద్దనున్న శాసనం. అందులసారాంశము శాలివా
హనశకవరుషంబులు ౧౪౫౭ అగునేటి మన్మథసంవత్సరమై

త్రిశుద్ధ ౧౩ లు శ్రీమన్ మహామండలేశ్వర సలగరాజు పెద
110 తిరుమలయ్య దేవ మహారాజుల కార్యకర్తలయిన నయనారయ్య
గారు కైలాసవాసి అయిన శ్రీ సిద్ధవటము సీమలోని కరిగిరి గ్రామ
మందు యుత్తరకోటీశ్వర నాథదేవునికి పూజదీపారాధన నైవేద్యాలు
నడిచేటట్టు శంగరిపల్లెలోన బెడ్డులుకేను దక్షిణాన ముత్తముకే
సు యిరుపై గుంటలు మడియిచ్చినట్టుగా వ్రాసివున్నది
అచ్యుతదేవరాయలవారి తదనంతరమందు వీర(శ్రీ)
సదాశివదేవ మహారాయలు విద్యానగర సింహాసనాధీశ్వరు
లై పృథివీ రాజ్యము చేయుచుండగా కృష్ణరాయలవారి అల్లు
డయిన అళియ రామరాజు యువరాజత్వం చేస్తూవున్నప్పు
డు సదాశివదేవ మహారాయలుకేను దక్షిణ భుజాదండమయిన
ఆత్రేయ గోత్ర సోమవంశోద్భవులయిన రామరాజుగారి
పౌత్రులయిన శ్రీరంగరాజుగారి పుత్రులయిన ఆరవీటి రామ
రాజయ్య గుత్తి తిరుమల రాజయ్యదేవ మహారాజులుగారి
111 మేనల్లుడు అయిన కాశ్యప గోత్ర సార్వ   ధీశ్వరుడైన మహాం
డ్రాజు పౌత్రులయిన అవుబళరాజు పుత్రుడైన నాగరాజయ్య
దేవ మహారాజులుగారికి వుదయగిరి రాజ్యానికి పోనైన నాయం
కరానకు వెళ్లే సిద్ధవటం సీమలోని జాంబవంత పురిప్ర
అయినటువంటి మిట్టరఘునాయకునకు అమృతపళ్లకేను
గోపుర ప్రాకారములకు తెరుతిరునాళ్లకేను సదాశివదేవ

మహా రాయుల వారి ఆనతిని పొత్తపినాటి శీమలోని పులప
త్తూరు గ్రామము నన్ను యిందుకు చెన్నేరి గుత్తుల పల్లెను కుంటి రాజు
యర్రము రాజు ఉదక ధార పోసి యిచ్చిన వంటిమిట్ట శీమలోని
భాగెపల్లె అంతుల పల్లెలు యీరాదున్న వంటిమిట్ట సర్థిరానను
చెరువు క్రింద చెల్లవచ్చె మడి అర్పన వృత్తి కుంటలు ౩౦ యీనామె
పోగా నిలిచిన మడి ౩౦ యిప్పుడు గుంటలున్న యీ పల్లెలు
కిన్ని మడి కిన్ని తెలిగిన అష్ట భోగ తేజ స్వామ్యములు సహి
తంగాను ధారాపూర్వకముగా శాలివాహన శకవరుషము
లు ౧౪౭౬ ఆనంద నామ సంవత్సర శ్రావణ శు ౧౨ పుణ్యకాల
మందు యిచ్చిరి.

112 యిందుకూరు దాఖలా తాలూకు మఖుతేరారు
ట్టుపాటు గ్రామంలో కోదండ రామస్వామి దేవాలయమునో
తూర్పు మహాద్వారం వోతట్టున శాసనం వ్రాసినది శాలివాహ
న శకంబులు ౧౪౮౦ కాళయుక్తి నామ సంవత్సర ఆషాఢ శుద్ధ
౧౫ సోమవారం వీరశ్రీ సదాశివ దేవ మహారాయల కాల
మందు సదరము సూర్యవంశోద్భవులైన నాగరాజయ్య దేవ
మహారాజులుగారికి వుదయగిరి రాజ్యానుకు హొన్నైనా
యంతరానకు చెల్లే శిద్ధవటం శీమలోని వంటిమిట్ట శౌర్య
నాయకులుకు అంగరంగ వైభవాలుకున్ను గోపురమంటప
ప్రాకార రథోత్సవము మొదలయ్ని వుత్సవాలున్ను వంటి

మిట్టగ్రామమున్న యీగ్రామానకు వెళ్లే పల్లెలున్నవతుర్లో
మునకు వారైన పొలము ధారాపూర్వకముగా యిచ్చినారు
యిందుకు దాఖలా సదరహు వ్రాసిన శాసనానకు వుత్తర
భాగమందు శాసనం వున్నది.

13 ఇది గాక వీరశ్రీ సదాశివదేవమహారాయలువారు
రాజ్యము యేలేటప్పుడు కాశ్యపగోత్ర సూర్యవంశోద్భవు
లైన సదరహు నాగరాజయ్య దేవమహారాజులుగారు వుదయ
గిరిరాజ్యానికి వారైన నాయంకరానకు వెళ్లేశిద్ధవటంశాఖ
వాలిఖాంబవంత ప్రతిష్ఠితంబైన వంటిమిట్టరఘునా
యకులుకు అమృతపళ్లకు గోపురప్రాకారాలకు తేరుతి
రునాళ్లకున్న సదాశివదేవమహారాయలింగారి నేటి
తాలూకె ముఖుకూరువారో వెళ్లేటి మధ్యంజే గంగపేరూరు
గ్రామము వతున్నిమకు వారైన పొలము సహా ధారపోసి
యిచ్చినారు. యిందుకు దాఖలా మధ్యంజేము ఖాకూరువాగ్రా
మానికి పూర్వభాగమందు నిల్వపాతివున్నరాయిమీద శా
సనము.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహనశకవరు
షంబులు గరగా అగునేటి సిద్ధార్థిసంవత్సర ఆషాఢ
శు 13లు శ్రీమద్రాజాధిరాజరాజపరమేశ్వర శ్రీవీరప్రతా
ప సదాశివదేవమహారాయలు విద్యానగరమందు రత్న

114 సింహాసనారూఢులై పృథ్వీ సామ్రాజ్యము చేయుచుండగాను
శ్రీమన్ మహామండవేశ్వర పాండవకులధుర్య కల్యాణ రాజ్య
స్థాపనాచార్య హంస బిరుదర గండ గండర గాళి బిరుదమున్న
విభాళాంది మహా బిరుదాంత అభినవ సాహసాంత సత్యభా
షాప్రతాప రాయగా మాళత్వనారాయణులయ్యు ఆత్రేయ
గోత్ర పవిత్రులయ్యు సోమవంశాధీశ్వరులయిన అశ్వపతి
గజపతి నరపతి మూరురాయ స్థాపనాచార్యులయిన ఆర
వేటి రామరాజ పౌత్రులయిన శ్రీరంగరాజ పుత్రులయిన రామ
రాజయ్య గుత్తి తిరుమల రాజయ్య దేవ మహారాజులుగారు
సదాశివ దేవ మహారాయలుకు దక్షిణ భుజాదండప్రైత్రమ
అల్లుడు కౌశ్యప గోత్ర సూర్యవంశాధీశ్వరుడైన మారంత్రాజు
పౌత్రుడయిన అప్పబళ రాజు పుత్రుడయిన నాగరాజయ్య
దేవ మహారాజులయ్య వారలు హృదయగిరి రాజ్యానుకు ప్రా
నైన నాయంకరానకు వెళ్లే శిద్ధవటము శోమవాన శ్రీమద్దే
వదే వాత్తము దేవతా సార్వభౌము సకలలోక శరణ్య శరణా
115 గత వజ్రపంజరుండైన శైవ వేశ్యా భుజంగుండైన జాంబ
వంత ప్రతిష్ఠితులయిన శ్రీమంటి మిట్ల రఘునాయకుల
నిత్యకల్యాణ అమృతపళ్లకు అంగరంగ వైభవాలకు గోపుర
ప్రాకారములకు తేరు తిరునాళ్లకు సదాశివదేవ మహారా
యల ఆనతిని గంగపెరూరు గ్రామము యిన్న యీ గ్రామానకు

వెన్నెవతుశ్చైవ కుంభోనైన పాలవున్ను ప్రధమ ద్వాదశీ
పుణ్యకాలమందు సహిరణ్యోదక దాన ధారాపూర్వకము
గాను అష్టభోగ తేజస్వామ్య సహితంగాను ఆచంద్రర్క
స్థాయి అగునట్లుగాను ధారబోశి వ్రాయించి యిచ్చిన శిలా
ధర్మశాసనము

శాలివాహన శక వరుషంబులు ౧౪౮౬ అగునేటి
రక్తాక్షి నామ సంవత్సరమందు సదాశివ దేవమహారాయల
వారి వద్దయువరాజత్వం చేస్తూవున్న అళియరామరాజు
తురుష్కుల వల్లను అహిమదుషాహ బాదుషాహా తక్త
బిజాపుర నిజాంషహా భైరీత బాదషాహా తక్తదౌలతా
బాదకుతుబుషహా వగైరా దక్షిణబాదషాహాలు వేతక
మైయుద్ధము శాయుగా పరగణె హోను గాందరక్షితం
116 / గిడి క్రిష్ణానది తీరమందు సైన్యసహితముగా గర్దిఅయిన
ఖడేరామరాజు శిరశ్చేదన అయిన తరువాతను తురకేలు
సైన్యసహితముగా వచ్చి విద్యానగరపట్నం దొరరాయుల
వారి మహాల్లున్ను శ్రీ విరూపాక్షేశ్వర దేవాలయం మొదలైన
దేవస్థానముల గోపురములు తగలపెట్టి కొన్నిపడదోసి
తిరిగి పోయిరి.

వారి అనుమతి వల్ల సదాశివ దేవమహారాయులు
తిరుగ కొన్ని దినములు రాజ్యభారం చేసినాడు.

అప్పుడు తిరుమలరాజు అనే ఆయన యువరాజత్వము చేస్తూవుండె
కాశ్యపగోత్ర ఆపస్తంబసూత్ర యజుశ్శాఖాధ్యాయులయిన
శ్రీమన్ మహామండలేశ్వర మల్లికార్జునరాజు దేవచోళమహా
రాజుల పౌత్రులు యల్లమరాజుగారి పుత్రులు తిరుమలరా
జుగారు తమకు తిరుమలరాజయ్యగారు నాయంకరానకు
పాలించిన వుదయగిరికి చెల్లే శిద్ధవటము శీమవాంబిపాన్గ
పల్లెగ్రామమయున్న పెన్నకు తూర్పు తోలుపాటిపొలమువాకె ముప్పం
దుం పాలమయున్న శాలివాహనశకవరుషంబులు ౧౪౬౭ అగునేటి
117 ప్రమోదూతనామసంవత్సర అధిక ఆషాఢశుద్ధ ౧౫లు శ్రావంటి
మిట్టురఘునాయకులకు రథమహోత్సవ నిత్యారాధనానుజకూలా
నుకు ధారపోసి యిచ్చినారు.

ఇందుకు దాఖలా తాలూకు మజుకూరు ప్రాంటుగ్రా
మములమంపుటే పొన్నపల్లెకు ఉత్తరం పైపున తోపు వద్ద మర్రి
చెట్టుక్రింద శిలాశాసనం వున్నది. మధ్యమే మఖు తేరాలుక్షేత్రయ
తుహోనునున్నరు జూపున్నది.

సదాశివదేవ మహారాయలవారి తదనంతరమందు
కొంతరాజ్యము మ్లేచ్ఛులు ఆక్రమించుకొని కొంతదేశం శ్రీరంగ
రాయలవారికి యిచ్చివుండగా ఆయన పెనుగొండ దుర్గమందు
సింహాసనారూఢుండై రాజ్యం యేలుచూ వుండగాను శ్రీమాన్
మహామండలేశ్వర కొండ్రాజు తిరుపతిరాజుగారు శిద్ధవటం

శివము ధారళతనం చేస్తూవుండెను. ఇదివరకు గురుగింజకుంట
వెల్లమల్లినాయుడు బుస్సవన్నినాయనిగారికి శిద్ధవటము శీమలో
నిఖంతరాజుపల్లె గ్రామం నాయంకరానకు వెళ్ళుతూవుండె
గా వారు రాజాల పసుల చిన్నమనాయనిగారి యద్దులమీ
వెకు పూజలునిమిత్తం చేసియిచ్చిన శకము ౧౪౨౦ యిందుకు
118 దాఖలా మదృజేమజరాకు వాయువ్యభాగమందు యేటివంక
తూర్పు వైపున యద్దుల మూలె వద్ద శిలాశాసనం వున్నది.

తరువాతను వీర వెంకటపతిరాయదేవమహా
రాయలు చంద్రగిరిదుర్గమందు సింహాసనాసీనుడై రాజ్య
ము యేలుచుండు సూర్యవంశపు రాజులయిన మట్లయెల్ల
మరాజు అనే ఆయన చిట్టివెల సంస్థానీకుల వంశస్థుడు శిక్కటి
ప్రబలుడైవుండి (శ్రీ) విద్యానగరముయొక్క రాయపీఠస్థుడైన
వారివంశస్థుడైన వెంకటపతిరాయదేవ మహారాయలవారి
ద్వేషమును గలిగిన నంద్యాలకృష్ణమరాజుతో నంద్యాలదగ్గర
యుద్ధము చేసి జయించి నంద్యాలకృష్ణమరాజుకు పట్టుకే అ
భయమిచ్చినాడు.

తరువాత చంద్రగిరి సింహాసనాధీశ్వరుడైన వీర
వెంకటపతి దేవమహారాయలవారి తట్టునుంచి తాండ్రాజు తిరుప
తిరాజుగారు అనే వారు వుభయులు శిద్ధవటమందు ప్రభుత్వ
ము చేస్తూవుండగా చిట్టివెల సమస్థానీకుడయిన మట్లయెల్ల

మరాజు గారలు శిద్ధవటము సీమ ప్రభుత్వము చేశేటి కాండ్రా
జూతిరుపతిరాజుగారితో పొంటుకూరుగ్రామందగ్గర యుద్ధము
119 చేసి జయించి శిద్ధవటము స్వాధీనము చేసుకొనెను. యల్లమరాజు
భార్య రంగమాంబ వారి సుపుత్రుడు అనంతరాజు యల్లమరాజు
తదనంతరమందు అనంతరాజు శిద్ధవటము సీమ ప్రభుత్వము
చేసుచూ వుండి శిద్ధవటానుకు వాయువ్యభాగమందు వకే పన్నబల
ము వుండగా ఆ స్థలమందు గొప్ప బురుజు కట్టించెను

అదియిప్పుడు శిలమైపోయినది. బాగావున్నప్పుడు
అనంతరాజు బురుజని జనులు వాడుకొనేవారు. మరిన్ని శిద్ధవ
టేశ్వరుని దేవాలయమునకు చుట్టునున్న సామీప్యమందున్న దేవ
పరిచారికేలుల గృహములు వాప్పచేసి పై ఆవరణముగా ద్వారము
లపైన రాయితో గోడ గోపురములున్న విచిత్రంగా కట్టించెను.

యీ అనంతరాజుకు కుమారుడు తిరువెంగళనాథరా
జు యితడు ప్రభుత్వము చేసేటప్పుడున్న శిద్ధవటేశ్వర
దేవాలయ ఆవరణ ప్రాకారమునకు కొంత పని చేయించి ప్రా
కారము నెరవేర్చినాడు. గనుక వృభలులలో చేతనుదేవాల
యము ప్రాకారము కట్టబడినది. అని ప్రకృతము జనులు వాడు
కుంటున్నారు. ఇందుకే దాఖలా శిద్ధవటము కోటకుంటూ
రుప్పు ద్వారము ~~యెదుట~~ వెలుపల కాలిగోడకున్న పని
లిన శిలాశాసనము.

120 స్వస్తిశాకే శాంబతబాణాభూపరిమితే విశ్వావసా వొన్వత్సే
నబిరాయుషాంవగుణా బాబా చంద్ర తారంవిభుం, యుస్యానంతప్ప
పేణాతేన జనకే సైన్యాంటి కటంశ్రీ రణో ప్రాప్తే శిద్ధవటే యమబ్యాల
శిలా సాసనం విశాలాంకృతం॥

సాలివాహన సాముశక వర్షములువేయి
నేనూటయిరువదియేడుజనిన
విశ్వావసువసంగ వెలయువత్సరమున
సకలమాండూ రాజ్యసార్వభౌము
వీరవేంకటరాయ విభుడు చంద్రగిరిం(దు)
నితుసాంబ్రాజ్యంబు సేయునప్పుడు.
భానువంశాంభోజ భానుడంభోరాశి
గంభీరుడై వరగండమార్తి బిరుద
సామజసింహాభ్రావుకేతనభర్త
దేవమాంబాత్మయు ఓబాంవిభుండు
రణాభూబలి భూంత రాజవెలవెలి
వెంకటాద్రిమహేశ వీరవిభుడు
జంబులమడక భూసంగ్రామమునయశాలి
తేటతేపురిబొర్తారవాసి.
నందెల క్రిష్ణమనరనాధభయదాన
దక్షుడార్దండ విమత్ష్కగుండు.

అఖిలకర్ణాట సింహాసనాధీశ్వర
దత్తగా బావళీభ దాన ధారి.
విదళిత కొండ్రాజు వెంకటాద్రి విభుండు
వసూర్తి హోన సంపన్నగృహుడు.
విభుధ స్తుత కేతుత్న విజయ ప్రబంధాంక
